సూర్య
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 09 మార్చి 2024 | పేజీలు 12

ఉద్యమాలకు అడ్డ
కొత్తచెరువు గడ్డ

సేవకు ప్రతిరూపం
భగవాన్ సత్యసాయి

## మహిళలకు ఆస్తిలో
# సమాన హక్కు కల్పించింది ఎన్టీఆర్
### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించింది తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి ఎన్టీ రామారావు అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.

**పుట్టపర్తి మేజర్ న్యూస్:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారా లోకేష్ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రమైన కొత్తచెరువు లో జరిగిన శంఖారావం బహిరంగ సభలో నారా లోకేష్ మాట్లాడుతూ దాదాపు మూడు దశాబ్దాల క్రితం మహిళలకు ఎన్టీ రామారావు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంత చెల్లి కన్నీరుకు కారణం అయ్యాడన్నారు. మరో చెల్లి సునీత నా తండ్రిని చంపించింది మీరు కాదా అని ప్రశ్నిస్తున్నారన్నారు. సొంత చెల్లెలిపై అసభ్యకర పోస్టులు పెట్టించిన జగన్ మహిళా దినోత్సవం ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గుగా ఉందన్నారు. జగన్ ప్రశ్న పత్రాలు దొంగలించే సమయంలో చంద్రబాబు నాయుడు

మిగతా 04 ▸▸




# మళ్లీ అగ్ని ప్రమాదం

**ఆనవాయితీగా అగ్ని ప్రమాదానికి నిలయం డంపింగ్ యార్డ్**

**అధికారుల నిర్లక్ష్యం, పాలకుల అలసత్వమా?**

**తరచూ జరుగుతున్నా పట్టించుకునే వారు లేరా?**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

డంపింగ్ యార్డ్ లో శుక్రవారం రాత్రి మళ్లీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గత పది రోజుల క్రితం అగ్నిప్రమాదం చోటుచేసుకుని తీవ్ర నష్టం వాటిల్లగా మరోసారి అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

02

- స్వార్థం కోసం దిగజారుడు రాజకీయాలు
- రక్తపు మరకలు ఎవరికి అంటాయి.. ఎవరు కేసుల్లో ఉన్నారు
- మీ స్వార్థం కోసం ఎంతో మందిని బలి పశువులుగా చేశారు

## నీచ రాజకీయాలకు
# నిదర్శనం
## తోపుదుర్తి కుటుంబం

04

**ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు**

**రాప్తాడు మండలం జి.కొత్తపల్లిలో వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు**

**సూపర్ సిక్స్ పథకాల ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత**



మీ స్వార్థ ప్రయోజనాల కోసం.. కక్షలు కార్పన్యాలు సృష్టించి.. ఎంతోమందిని బలి పశువులుగా మార్చారని... ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శించారు.

**అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్దాం**

**కళ్యాణదుర్గంలో ఇకనుంచి గ్రూపులకు తావు లేదు**



## రాష్ట్రంలో అరాచక శక్తులతో
# పోరాడుతున్నాం

**పార్టీ కోసం కష్టపడిన ఏ ఒక్క కార్యకర్తని విస్మరించను**

**బ్రహ్మసముద్రం మండల సమావేశంలో అమిలినేని సురేంద్రబాబు వ్యాఖ్యలు**

**మండలం నుంచి భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు**

రాష్ట్రంలో మనం అరాచక శక్తులతో పోరాడుతున్నామని.. ఇలాంటి పరిస్థితుల్లో అందరం కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని కళ్యాణదుర్గం నియోజకవర్గ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు అన్నా రు. కళ్యాణదుర్గం ప్రజా వేదిక వద్ద బ్రహ్మసముద్రం మండల సమావేశం నిర్వహించారు.

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

మండల కన్వీనర్ శ్రీరాములు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి కార్య కర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా పంచాయతీల వారిగా నాయకులు సురేంద్రబాబును కలిసి సన్మానం చేశారు మండల కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ కళ్యాణదుర్గంలో వచ్చే ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి 50 వేల మెజారిటీతో గెలుపు సాధించాలని పిలుపునిచ్చారు.

మరోవైపు సురేంద్రబాబు మాట్లాడుతూ ఇప్పటివరకు ఇక్కడ కార్యకర్తలు, నాయకులు గ్రూపులుగా విడిపోయార ని.. ఇకనుంచి అలాంటి పరిస్థితి ఉండకూడదని అన్నారు. పార్టీ కోసం 42 ఏళ్ల పాటు పనిచేసిన హనుమంతరాయ చౌదరి సేవలను ఎవరు మర్చిపోరన్నారు.

మిగతా 04 ▸▸

## వైసిపి కార్యకర్త ఈశ్వర్ మృతి... నివాళులర్పించిన మెట్టు గోవింద రెడ్డి



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గోడిసిలపల్లి గ్రామంలో వైస్సార్సీపీ కార్యకర్త ములింటి ఈశ్వర్ రెడ్డి ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈశ్వర్‌రెడ్డి మృదు స్వభావి, అందరితో కలుపుగోలు తనం మంచి మనిషి, అందరితో కలసిపోయే మనస్తత్వం అని, వీరు లేని లోటు తీరని లోటు అని ఈ విషాద సంఘటన నుండి వారి కుటుంబం సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ దేవుణ్ణి కోరుతున్నానని, కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.

## శివరాత్రి ముగిసేంతవరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండండి - సిఐ



**యాడికి, మేజర్ న్యూస్ :** శివరాత్రి ఉత్సవాలు ముగిసేంతవరకు సిబ్బంది అలర్ట్ గా ఉండాలని శుక్రవారం సిఐ నాగార్జున రెడ్డి సిబ్బందికి సూచించారు. శుక్రవారం కోనక్షేత్రంలో పోలీస్ సిబ్బంది ప్రైవేట్ సెక్యూరిటీతో సమావేశం నిర్వహించారు. ఉత్సవాలు ముగిసిన తర్వాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని ప్రజలకు భక్తులకు ఇబ్బంది ఉండకూడదని ఎప్పటికప్పుడు అలర్ట్ గా ఉండాలని కొనుపులపాడు యాడికి, కోన గ్రామాల్లో సిబ్బంది ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సిఐ నాగార్జున రెడ్డి తెలిపారు.

## శివ నామస్మరణతో మారుమ్రోగిన శ్రీ చిక్కణేశ్వర దేవాలయం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం నందు శివరాత్రి అమావాస్య సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు వీరస్వామి తెలిపారు. శివరాత్రి సందర్భంగా ఆలయ గోపురాన్ని దేవాలయం అంత విద్యుత్ దీపాలతో అతిసుందరంగా ముస్తాబు చేశారు. స్వామి వారికి ఉదయాన్నే గంగపూజ, భస్మభిషేకం, పంచామృతాభిషేకం, ఆకుల పూజ నిర్వహించి మహా మంగళహారతి తీర్థ ప్రసాదం వినియోగించారు. ఈ సందర్భంగా ఆలయమంతా శివనామస్మరణతో మారుమ్రోగింది. ఈ నోట విన్న ఓం నమశ్శివాయ అంటూ నామాన్ని ఉచ్చరించుకుంటూ పూజ నిర్వహించారు. రాత్రంతా జాగారణ చేస్తూ భజన కార్యక్రమం చెక్కభజన వివిధ సంస్కృత కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

## మహిళల కలలు నిజం చేసే విధంగా టిడిపి-జనసేన సరికొత్త పథకం

**విద్యార్థినిల ఉన్నత చదువులకు ఇక ఢోకా లేదు**

**కలలకు రెక్కలు పేరుతో యువతుల చదువుకు అండగా ఉంటాం**

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇది మా కూటమి ఇస్తున్న కానుక**

**కళ్యాణదుర్గం నియోజకవర్గ కూటమి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఉన్నత చదువులు చదవాలంటే విద్యార్థినులకు ఎన్నో అడ్డంకులు ఉండేవని ఆర్థిక భారంతో చాలామంది చదువులకు దూరం అవుతున్నారని.. ఇలాంటి పరిస్థితిని గుర్తించి తెలుగుదేశం పార్టీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఒక సరికొత్త పథకాన్ని తీసుకొచ్చిందని కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి జనసేన కూటమి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. ముందుగా నియోజకవర్గంలోని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... మొదటినుంచి మహిళల భద్రత వారి ఆర్థిక స్వాలంబన గురించి ఆలోచించే చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఎంతో దూర దృష్టితో ఆలోచించి కలలకు రెక్కలు పేరుతో పథకాన్ని తీసుకొచ్చారని ఆయన అన్నారు. చాలామంది పేదింటి ఆడబిడ్డలు ఉన్నత చదువులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో ఈ పథకాన్ని తీసుకొచ్చారని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో ఏ ఆడబిడ్డ కూడా చదువుకు సంబంధించి డబ్బుల కొరతతో ఇంటికి పరిమితం కాకూడదనే ఆలోచనతో నూతన పథకాన్ని తీసుకుని వచ్చారన్నారు. ఇంటర్మీడియట్ విజయవంతంగా పూర్తి చేసిన మహిళలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకుంటే... బ్యాంక్ లోన్ కు తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభుత్వం బాధ్యత వహిస్తుందన్నారు. మొత్తం రుణానికి సంబంధించిన వడ్డీని కూడా టీడీపీ- జనసేన ఉమ్మడి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో మహిళలకు ఎలాంటి భరోసా లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. గతంలో తెలుగుదేశం పార్టీ ఉన్నప్పుడు మహిళల వైపు ఎవరైనా కన్నెత్తి చూడాలంటేనే భయపడే పరిస్థితి ఉండేది అన్నారు. ఒక ఆంధ్ర ప్రదేశ్ లోనే సుమారు రెండు లక్షల వరకు మహిళలపై జరిగిన దాడులు ఇతర వాటి మీద నేరాలు నమోదయ్యాయి అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత కావాలన్నా లేదా వారి ఆర్థిక స్వాలంబన జరగాలన్నా ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళా దినోత్సవం సందర్భంగా టిడిపి జనసేన కూటమి ప్రకటించిన పథకం గురించి మహిళలంతా గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# దళిత సంఘాల నాయకులు సహకరించండి

**టిడిపి నాయకులపై విమర్శలు మానుకోండి**

**దళితులకు టిడిపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది**

**ఇటీవల జరిగిన చర్చ టిడిపి పార్టీకి చెందిన విషయం**

**శింగనమల నియోజకవర్గటిడిపి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ**



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** టిడిపి నాయకుడు ముంటిమడుగు కేశవరెడ్డి ఇంటిలో జరిగిన విషయం గురించి దళిత సంఘాల నాయకులు ఆరోపణలు చేయకుండా సహకరించాలని తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు తాను పనిచేస్తున్నానని టిడిపి పార్టీ ఒక కుటుంబం లాంటిదని అటువంటప్పుడు అంతర్గతంగా కొన్ని విభేదాలు ఉంటాయని అటువంటి సమయంలో టిడిపి నాయకులు దిశబ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఆలం నర్సా నాయుడు పై ఆరోపణలు చేయడం పద్ధతి కాదని సింగనమల నియోజవర్గ టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండారు శ్రావణి శ్రీ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని బీసీ ఎస్సీ ఎస్టీ లు అందరికీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలు అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సింగనమల నియోజవర్గంలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు ప్రజలు అందరూ కలిసి సమిష్టిగా పనిచేసి సింగనమలలో టిడిపి జెండా ఎగరవేయడంతో పాటు రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ సాయ శక్తులా సైనికు ల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి రాజకీయ పార్టీలో గొడవలు ఉంటాయని అవన్నీ సరిదిద్దుకుంటామని తెలిపారు. దళిత సంఘాల నాయకులు సోషల్ మీడియా ద్వారా టిడిపి నాయకులపై విమర్శిస్తున్నారని వాటిని మానుకోవాలని సూచించారు. దళితులకు న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఎమ్మెల్యేలను, స్పీకర్లను, మంత్రులను చేసిన ఘనత టిడిపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. అందరూ కూడా సంయమనం పాటించాలని బండారు శ్రావణి శ్రీ పిలుపునిచ్చారు. సింగనమలలో టిడిపి ప్రభుత్వంలో అన్ని మండలాల్లో అభివృద్ధి జరిగిందని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో దళితులకు న్యాయం జరగలేదని సింగనమలలో వైసిపి ప్రభుత్వం లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని స్పష్టం చేశారు. 2024 ఏప్రిల్ లో జరిగే సాధారణ ఎన్నికల్లో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శిగా ఎన్నిక



**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రం మండలం సిద్దారం పురం గ్రామంలోని టీడీపీ సీనియర్ నాయకుడు కాటప్పగారి రామలింగారెడ్డి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యనిర్వాహ కార్యదర్శిగా ఎన్నిక చేశారు. కాటప్పగారి రామలింగారెడ్డి మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్,రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు , జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపినారు.

## టిడిపిలోకి చేరిన 20 వైసిపి కుటుంబాలు



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు నివాసంలో డి హీరేహాల్ మండల పరిధిలోని మురిడి గ్రామం నుండి 20కుటుంబాలు వైయస్సార్ పార్టీ కి చెందిన నాయకులు టిడిపిలోకి చేరడం జరిగింది. మాజీ మంత్రివర్యులు కాలవ శ్రీనివాసులు వీరికి పార్టీ కండువా వేసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి, ఎంపీటీసీ మురుడి గంగాధర, వెంకట్ రెడ్డి, పరంధామ, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డులో మళ్లీ అగ్ని ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

నిత్య ప్రక్రియగా డంపింగ్ యార్డులో రోజువారి వ్యవహారం కొనసాగుతున్న నేపథ్యంలో దీనికి ప్రధాన కారకులు ఎవరు అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అధికారుల నిర్లక్ష్యం కారణమా లేక పాలకుల అలసత్వమే ప్రధాన కారణమా అనే విధంగా ఈ వ్యవహారం కొనసాగుతోంది.



అక్కడ ఉన్న స్థానికులు తెలిపిన మేరకు గుర్తుతెలియని దుండగులు నిత్య ప్రక్రియగా అక్కడికి చేరుకొని నిప్పు అంటించడం అక్కడి నుంచి పరారవ్వడం నిత్య ప్రక్రియగా సాగుతోందని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటికి సంబంధించి అనేకసార్లు ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లిన వారు దానిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈ వ్యవహారం నిత్యం కొనసాగుతోంది. ఈ ప్రక్రియతో అసలు అక్కడ ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. డంపింగ్ యార్డ్ పరిధిలో బయోమైనింగ్ వ్యవహారం కొనసాగుతుండగా గత పది రోజుల నుంచి అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న అధికార ప్రతిపక్ష నాయకులు కూడా అక్కడ పర్యటించి వ్యవహారంపై సమీక్ష నిర్వహించారు. అయినప్పటికీ శుక్రవారం రాత్రి మరోసారి అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి ప్రధాన కారణం ఎవరనేది తెలియాల్సి ఉంది. అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పారు. భయం మైనింగ్ వ్యవహారం కొనసాగుతుండగా చెత్తను వేరు వరు చేసి వాటిని భయం కోసం వినియోగిస్తున్నారు. ఇలాంటి సమయంలో ఇలా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోవడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అక్కడ ఉన్న వారే ఈ వ్యవహారాన్ని కొనసాగిస్తున్నారా లేక దీని వెనక బలమైన కారణమే ఉందా అనే అనుమానం వ్యక్తం అవుతుంది. దానిని బలపరుస్తూ గత కొద్ది రోజులుగా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్న సంఘటనలు పూర్తిగా బలం చేకూరుస్తున్నాయి. ఇంత తతంగం జరుగుతున్న కనీసం అధికారులు కానీ పాలకులు కానీ కనీస చర్యలు తీసుకోకపోవడం పై భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. దీనికి ఇంతటితో చరమగీతం పాడుతార లేక ఇది ఇలాగే కొనసాగుతుందా అనే అనుమానాలను పెద్ద ఎత్తున వ్యక్తం చేస్తున్నారు.



## అమిలినేని సురేంద్రబాబు రాకతో కళ్యాణదుర్గం నియోజవర్గంలో నూతన ఉత్సాహం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం, ములకలేడు గ్రామంలో తెలుగుదేశం జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు పర్యటించారు. మండల స్థాయి నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న సురేంద్రబాబుకు నాయకులు,కార్యకర్తలు ప్రజలు ఘన స్వాగతం పలికారు. నాయకులందరినీ ఏకతాటి పైకి తేవడంలో సురేంద్రబాబు సక్సెస్ అయింది. బీటీపీ ప్రాజెక్టు,సాగు,త్రాగునీరు,రోడ్లు,ప్రధాన ఏజెండాగా నియోజకవర్గంలో ముందుకు సాగుతున్న అమిలినేని సురేంద్రబాబు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శెట్టూరు మండల కన్వీనర్ .తిప్పేస్వామి, పార్లమెంట్ అధికార ప్రతినిధి రామరాజు,ఎంపీటీసీ లింగప్ప, మాజీ. ఎంపీపీ బొమ్మయ్య, మాజీ జడ్పీటీసీ కవిత గురుప్రసాద్,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నగేష్,ఉప సర్పంచ్ ఆకుల ఎర్రిస్వామి,మాజీ సర్పంచ్ చెన్నకేశవ్,మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,తెలుగుయువత సభ్యులు, ఐ టీడీపీ సభ్యులు,జనసేన మండల అధ్యక్షుడు కాంత రాజు, వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ సర్పంచులు,తాజా-మాజీ ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు,బూతు ఇంచార్జిలు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు, సురేంద్రబాబు గెలిపే లక్ష్యంగా పనిచేస్తామని నినదించారు.



## ప్రభుత్వాలు మహిళలకు ఎన్ని చట్టాలు తెచ్చిన అమలులో చిత్తశుద్ధి లేదు - మహిళా సంఘం కార్యదర్శి అబిదాబి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం ఇందిరమ్మ కాలనీలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో శుక్రవారం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం మండల కార్యదర్శి ఆబిదాబి, మహిళా సంఘం అధ్యక్షురాలు పి హసీనా, ఉపాధ్యక్షురాలు లలిత మాట్లాడుతూ మహిళల కోసం ఈ ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా వాటిని అమలు పరచడంలో విఫలం చెందారన్నారు. మహిళలకు మన దేశంలో ఎన్నో ప్రభుత్వాలు మారిన ఎన్నో చట్టాలు తెచ్చారు కానీ మహిళలపై అత్యాచారాలు సంఘటనలు అరికట్టలేకపోయారన్నారు. చట్టాల వైపు చూడకుండా మనకి మనమే ప్రాణాలు కాపాడుకుందాం మనకు అండగా మహిళా సంఘం ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు మనకు అండదండగా ఉంటుందన్నారు. అత్యాచారాలు అరికట్టాలంటే మహిళలు ఆత విశ్వాసంతో ఉండాలని చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమ ంలో మండల కార్యదర్శి ఆబిదాబి, అధ్యక్షురాలు పి హసీనా, మండల ఉపాధ్యక్షురాలు లలితమ్మ, సహకార్యదర్శి శర్మాస్ బి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మసీదుల పరిశుభ్రతకు పయ్యావుల సోదరులు రూ.1లక్ష 5వేల వితరణ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు మసీదుల పరిశుభ్రతకు ఆర్థిక వితరణగా రూ. 1లక్ష5వేల నగదు సాయం అందజేయడం హర్శనీయమని పార్టీ మైనార్టీ నాయకులు రహంతుల్లా, చాభాల అల్లా భకష్, ఖలందర్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో మసీదు నిర్వాహకులకు వారు నగదును అందజేశారు. ఈ సందర్భంగా తెదేపా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని 7మసీదులకు ఒక్కొక్కటికి రూ. 15వేలు చొప్పున నగదును పయ్యావుల సోదరులు పంపినట్లు తెలిపారు. మసీదు పరిశుభ్రత ఖర్చుల నిర్వహణ కోసం నగదును సద్వినియోగం చేసుకోవాలని మైనార్టీ నాయకులు తెలిపారు. అనంతరం మసీదు ఇమాంలు పయ్యావుల సోదరుల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పవిత్ర రంజాన్ మాసం లో ప్రతి మసీదు పరిశుభ్రత ఖర్చుల కోసం పయ్యావుల సోదరులు విరాళం అందించడం చాలా హర్షించదగ్గ విషయం అని వారికి మైనార్టీల తరుపున ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా మైనార్టీ నాయకులు జమీల్, జెండా సలాం, తాజుద్దీన్, ముస్టూర్ బాషా తధితురులు పాల్గొన్నారు.

## ఓంకారేశ్వర స్వామి దేవస్థానంలో శివరాత్రి పూజా కార్యక్రమం



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం పట్టణం టీచర్స్ కాలనీ నందు శ్రీ ఓంకారేశ్వర దేవస్థానం నందు శుక్రవారం మహా రుద్రాభిషేకము, గూడపార రుద్రాభిషేకము, అన్నాభిషేకం, పంచామృతాభిషేకం, పుష్పాగా అలంకరణ, బిల్వాష్టకం, అష్టోత్తరము శివనామస్మరణతో దేదీప్యమానంగా మార్మోమ్రోగింది. ఈ ఓంకారేశ్వర స్వామి దేవస్థానంలో శివమాల ధార భక్తులు మరియు రాయదుర్గం పుర ప్రజలు భగవత్ భక్తులందరూ విచ్చేసి స్వామివారి యొక్క మహా రుద్రాభిషేకం పూజా పునస్కరించుకొని స్వామివారి యొక్క తీర్థప్రసాదములు స్వామి వారి యొక్క దర్శనం చేసుకున్నారు. శ్రీ ఓంకారేశ్వర స్వామి ఓంకారేశ్వర స్వామి కృపతో రాయదుర్గం మండలంలో వర్షాలతో పాడిపంటలు మరియు భగవత్ భక్తులందరూ ఆయురారోగ్యములు అష్టైశ్వర్యములు కలగాలని శ్రీ ఓంకారేశ్వర స్వామి కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తున్నామన్నారు.

## టిడిపి నుండి వైసీపీలోకి భారీగా చేరికలు

**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** డి హీరేహాల్ మండలం పరిధిలోని మురిడి గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు శుక్రవారం వైఎస్ఆర్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. మురడి గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మారుతి, యల్లప్ప గారి రామంజి, ఈరప్ప, నాగరాజు, వన్నూరు స్వామి, శివన్న, తిప్పేస్వామి, కుంబన్న ఉచ్చప్ప, తిప్పమ్మ, సునీతమ్మ కళావతి, ప్రభావతి, గీతమ్మ, గొల్ల శివ బుజ్జి, చిత్తక్క చంద్రమ్మ, చిన్న చిత్తక్క గొల్లలీలావతి తదితరులు రాయదుర్గం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరారు. 30కుటుంబాల వారికి మెట్టు గోవింద రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఎంతోమంది ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, మైనార్టీ నాయకుడు రెహమతుల్లా, టి పద్మనాభ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మహేష్ బాబు, గంగిరెడ్డి, గోపాల్ రెడ్డి, పాలాక్షి రెడ్డి, శంకరప్ప, జయ రామ, హనుమంతురాయుడు, గంగన సర్పంచ్, కార్యకర్తలు, అభిమానులు, వైసిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమంపై చర్చకు సిద్ధమా జగన్

- జగన్‌ను చూస్తే బిల్డప్ బాబాయ్ గుర్తుకొస్తారు
- బాబాయ్‌ను చంపింది ఎవరు?
- తల్లిని, చెల్లిని రోడ్డుపైకి తరమేసిన జగన్
- ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న చంద్రబాబు
- నాపై 22కేసులు పెట్టారు అయినా తగ్గేదేలే
- మన లక్ష్యం ఒక్కటే సైకో పోవాలి... సైకిల్ రావాలి
- కదిరి ప్రజలను జీవితాంతం గుర్తు పెట్టుకొంటా
- కదిరి శంఖారావం సభలో యువనేత నారా లోకేష్



**కదిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, సంక్షేమంపై చర్చించడానికి సిద్ధమా జగన్ అంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సవాల్ విసిరారు. శుక్రవారం కదిరి పట్టణ సమీపంలోని మదనపల్లి రోడ్ పీవీఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఏర్పాటు చేసిన శంఖరావం బహిరంగ సభలో యువనేత నారా లోకేష్ మాట్లాడారు. సీఎం జగన్ అభివృద్ధి చేశానని పదేపదే చొప్పుకొంటున్నారని, ఆయన చేసిన అభివృద్ధి శూన్యమని, ఆయనను చూస్తే బిల్డప్ బాబాయ్ గుర్తుకొస్తారని ఎద్దేవా చేశారు. జగన్‌ను చూస్తే కోడి కత్తి, బాబాయ్ హత్య గుర్తుకు వస్తుందని, బాబాయ్‌ను చంపింది ఎవరంటూ జగన్ అంటూ ప్రశ్నించారు. తల్లిని, చెల్లిని మెడపట్టి గెంటేశారని, తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి రాష్ట్ర ప్రజలకు న్యాయం చేస్తారా? అంటూ ప్రశ్నించారు. సీఎం జగన్ చెల్లెలు సునీత సైతం జగన్ న్యాయం చేయలేదని, చెల్లెలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పేదల గురించి ఆలోచన చేసింది స్వర్గీయ ఎన్టీఆర్ అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తోంది చంద్రబాబు నాయుడు అని తెలిపారు. వైసీపీకి ప్రభుత్వం వచ్చాక తనపై 22 కేసులు నమోదు చేశారని, ఎన్ని కేసులు పెట్టుకుంటావో పెట్టుకో.. తగ్గేదేలే అంటూ ఘాటుగా నారా లోకేష్ స్పందిచారు. చేయని తప్పుకు ఈ సైకో ముఖ్యమంత్రి 53రోజుల పాటు చంద్రబాబును జైలులో పెట్టారని మండి పడ్డారు. ఈ ప్రభుత్వంలో తెదేపా నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు బనాయించిన, దుర్వినియోగానికి పాల్పడిన వారందరీ పేర్లు ఈ రెడ్‌బుక్‌లో నమోదు చేశామని,తెదేపా ప్రభుత్వం వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తామని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. జగన్‌రెడ్డి చెడ్డీలు వేసుకొనే వయసులోనే ప్రపంచానికి అభివృద్దిని చూపిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. జగన్ ఏ సభలో చూసినా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ల జపం చేస్తున్నారని, ఆయనకు నిద్రపోయేటప్పుడు కలలో చంద్రబాబు వస్తాడేమో అంటూ విమర్శించారు. కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లా పరిశ్రమలు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుది అన్నారు. కియా పరిశ్రమ ద్వారా 50వేల ఉద్యోగాలు కల్పించారని పేర్కొన్నారు. ఈ నాలుగున్నర ఏళ్ల కాలంలో జగన్ జిల్లాకు ఒక్క పరిశ్రమ అయినా తీసుకొచ్చారా? అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు జిల్లాలోని 1, 90,000లక్షల మంది రైతులకు డ్రిప్, ఇరిగేషన్ పరికరాలు అందించారని,ఇన్‌పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ , అన్నదాత పథకాలను అందజేసిన ఘనత చంద్రబాబుది అన్నారు. కదిరి పట్టణానికి సమీపానున్న టిడ్కో ఇళ్లను తెదేపా అధికారంలోకి వచ్చిన నెల రోజులలోనే పూర్తి చేసి, ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తామని, కదిరి నియోజకవర్గంలో 300 ఇళ్లైనా కట్టారా?అంటూ ప్రశ్నించారు. జగన్ కట్టింగ్, పిట్టింగ్ మాస్టర్ అంటూ విమర్శించారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. బీసీలకు జగన్ మోసం చేశారని, 300 మంది బీసీలను అన్యాయంగా చంపేశారని ఆరోపించారు. బీసీలకు 30 పథకాలను రద్దు చేశారని, బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామన్నారు. వచ్చే ఎన్నికలలో టిడిపి,జనసేన అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కదిరి ఎమ్మెల్యే లక్ష్మినరసింహస్వామి సొమ్మును దిగమించారని, ఆ ఎమ్మెల్యే గోవిందా..అంటూ ఆరోపించారు. కదిరి నియోజకవర్గ ప్రజలు తాను యువగళం పాదయాత్ర చేపట్టిన సమయంలో మీరు చూపిన ఆదరణ తాను ఎప్పటికి మరువనని, జీవితాంతం మిమ్మల్ని గుర్తు పెట్టుకొంటానని, మీరు చూపుతున్న ఈ ఉత్సాహం, ఊపును ఎన్నికలు ముగిసే వరకు కొనసాగించి, ఎమ్మెల్యే అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మన అందరి లక్ష్యం ఒక్కటే అని, అది సైకో పోవాలి..సైకిల్ రావాలి..అంటూ కార్యకర్తలను యువనేత నారాలోకేష్ ఉత్సాహ పరిచారు. అనంతరం యువనేత నారాలోకేష్‌ను పలువురు సన్మానించారు. కార్యక్రమంలో రాయలసీమ జోన్ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బి.కె. పార్థసారథి,కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, జనసేన అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.సి. వరున్, కదిరి జనసేన ఇన్‌చార్జ్ భైవరప్రసాద్‌తో పాటు నియోజకవర్గ వ్యాప్తంతా తరలివచ్చిన టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తులతో కిటికిటలాడిన శివాలయాలు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** హిందువులు ఆరాధ్య దైవం ఉన్నటువంటి మాఘమాసంలో ఎక్కడ ఉన్నా శివాలయాలు ఓం నమశ్శివా య ఓం నమశివాయ అంటూ మారుమోగి పోయేలా నిరంతరం భక్తులతో కిటికిటలాడుతుంది. అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయంలో నాలుగు గంటల నుండి శివరాత్రి జాగరణ సందర్భంగా రెండు గంటలకు ఒకసారి ఏదో ఒక అలంకరణ చేసి భక్తులకు కొంగుబంగారంగా కొలువబడే ఈ భోగేశ్వరుని దర్శించుకుంటే వారి కుటుంబాలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండటమే గాక ఆయువు ఆరోగ్యంగా ఉంటారని భక్తులు విశ్వాసమైన నమ్మకం ఎందుకంటే ఇక్కడ ఉన్నటువంటి శివలింగం రాయలసీమలోనే ఎత్తైన శివలింగ గా పేరుగాంచినది. గతంలో ఈ గ్రామాన్ని పాము ముడి అని పిలిచేవారు, ఈ శివలింగాన్ని నాగు త్రాసు పాము ఎల్లప్పుడూ చుట్టుకొని ఉన్నందున పాముడి అని పిలిచేవారు. కాలక్రమేనా మారేకొద్ది ఈ గ్రామానికి పామిడి గ్రామంగా పిలువబడుతుందని ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు వందలాదిమంది బారులు తీరారు.

## ఉపాధి కూలీలతో మహిళా దినోత్సవం జరుపుకున్న సీఐ

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని శుక్రవారం పెద్దపేట గ్రామ సమీపాన జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం మహిళా కూలీలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని సిఐ నాగార్జున రెడ్డి జరుపుకున్నారు. కూలీలతో కలిసి మహిళలతో కేక్ కట్ చేయించి మహిళా దినోత్సవం ఇలా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందు ఉన్నారని దేశంలో ప్రథమ స్థానం మహిళలకే దక్కుతుందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్, యానిమేటర్ లక్ష్మీదేవి, ఉపాధి కూలీలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి - సిఐ



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లతో శుక్రవారం యాడికి సిఐ నాగార్జున రెడ్డి కౌన్సిలింగ్ ఇచ్చారు. డ్రైవర్లు అంతా తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని ప్రతి ఒక్క డ్రైవర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొల్యూషన్ సర్టిఫికెట్ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు కలిగి ఉండాలని, అంతేకాక ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్ ధరించి ప్రాణాలు రక్షించుకోవాలని, డ్రైవింగ్ చేసే డ్రైవర్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉండాలని సిఐ అన్నారు. అట్టి లేనియెడల ఐపిసి సెక్షన్ల ప్రకారం చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకుంటామని సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ద్విచక్ర వాహనాలు తనిఖీ చేసి ఎలాంటి లైసెన్స్ లేని వారికి హెల్మెట్ ధరించిన వారికి అపరాధ రుసుం విధించారు.

## శీర్పి గ్రామంలో వైఎస్ఆర్ చేయూత పాల్గొననున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శీర్పి గ్రామంలో నాలుగో విడత వైఎస్ఆర్ చేయూత కార్యక్రమం ఆదివారం ఉదయం 9గంటలకు వాల్మీకి సర్కిల్ నందు నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పాల్గొంటారని కావున మండల ఎంపీపీ పెద్దన్న, జడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, జె సి ఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, సింగల్ విండో అధ్యక్షులు శివ లింగప్ప శ్రీనివాసులు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి, వైస్ ఎంపీపీలు రేకమ్మ, పుష్పవతి, ఎంపీటీసీలు, అన్ని గ్రామాల సర్పంచులు, సంఘాల అధ్యక్షులు సభ్యులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ హాజరై ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని మండల కన్వీనర్ మచ్చన్న కోరడమైనది.

# మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించింది ఎన్టీఆర్



**మొదటి పేజీ తరువాయి**

డ్వాక్రాను తీసుకువచ్చారని, జగన్ జైలులో ఉన్నప్పుడు దీపం లాంటి సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేసి ఓట్లు అడుగుతానని మాట ఇచ్చి తప్పిన వ్యక్తి జగన్ రెడ్డి అని, 45 ఏళ్లకే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు పెన్షన్ ఇస్తానని మాట తప్పడున్నారు. ఎంతమంది బిడ్డలు ఉన్న అమ్మ ఒడి ఇస్తానని చెప్పి మాట తప్పారని, మహిళల పేరుతో 30 లక్షలు ఇల్లు కడతానని 3,000 ఇల్లు కూడా కట్టలేదన్నారు." కలలకు రెక్కల" పేరుతో తన తల్లి నారా భువనేశ్వరి నూతన పథకాన్ని ప్రవేశ పెట్టబోతున్నారని, ప్రొఫెషనల్ కోర్సులు చేసే మహిళలు తీసుకున్న రుణాలకు ప్రభుత్వమే వడ్డీ చెల్లించే విధంగా పథకం తీసుకువస్తామన్నారు. నందమూరి తారక రామారావును అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ బర్తరఫ్ చేస్తే కొత్తచెరువు నుంచి ఉద్యమం మొదలైందని, ఎన్టీ రామారావు కోసం ఆనాడు ఎంతోమంది పోరాటం చేశారన్నారు. సేవలకు ప్రతిరూపం సత్యసాయిబాబా అని, సత్యసాయి ట్రస్టు సహకారం వల్ల పేదలకు విద్యా వైద్యం తాగునీరు లాంటివి అందడం సంతోషకరం అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో గొప్ప ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తి అని, మంచి చేస్తే అనంతపురం జిల్లా వాసులు ఆదరిస్తారని, తప్పు చేస్తే తాటతీస్తారన్నారు. 2014-19 మధ్యకాలంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు కియా తీసుకువచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు దని, జగన్ కు ఇష్టమైన చంచల్ గూడ జైలును అభివృద్ధి చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. టిడిపి-జనసేన ప్రభుత్వం ఏర్పడిన ఐదు ఏళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగాలు వచ్చేవరకు ప్రతినెలా 3000 నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి దోపిడీ గుంట శ్రీధర్ రెడ్డి గా మారారని, బ్యాంకులకు టోపీ పెట్టి వందల కోట్లు ఎగ్గొట్టడానికి సిద్ధంగా ఉన్నారని, రేపో మాపో జైలుకు కూడా వెళతాడన్నారు. నియోజకవర్గాన్ని అవినీతికి అడ్డుగోలుగా మార్చారని, నియోజకవర్గంలో ఎవరైనా లే అవుట్ వేయాలంటే ఇబ్బంది పడుతున్నారని, వాళ్లే సమస్యలు సృష్టించి వారే పరిష్కరిస్తారని, చివరికి వాటా తీసుకుంటారన్నారు. చివరికి రేషన్ బియ్యం కూడా వదలడం లేదన్నారు. పుట్టపర్తిని ఆధ్యాత్మిక కేంద్రంగా మారుస్తానని జగన్ మాట ఇచ్చి తప్పాడన్నారు. పుట్టపర్తి లో డ్రైనేజీ వ్యవస్థను సరిదిద్దలేకపోయారని, బుక్కపట్నం మండలంలోని మారాల రిజర్వాయర్ టిడిపి ప్రభుత్వంలో పూర్తిచేస్తే కాలువలు తవ్వుతామని చెప్పి మడమ తిప్పారన్నారు. పుట్టపర్తి సమీపంలో ఏపీఐఐసీ పార్క్ ఉందని, అసెంబుల్డ్ పరిశ్రమలు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. నియోజకవర్గంలోని 193 చెరువులను రెండేళ్లలోపు నింపుతామన్నారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్తచెరువు పుట్టపర్తి బుక్కపట్నం మండలాలను కలుపుతూ రింగ్ రోడ్ ఏర్పాటు చేస్తామని, బుక్కపట్నం చెరువు నిర్వాసితులను ఆదుకుంటామని, టిట్కో గృహాలను వంద రోజులలో పూర్తి చేస్తామన్నారు. చట్టాలు ఉల్లంఘించిన అధికారుల పేర్లు రెడ్ బుక్ లో ఉన్నాయని, అందులో వైకాపా నేతల పేర్లు కూడా ఉన్నాయని ఈ విషయంపై రెడ్ బుక్ సుప్రీంకోర్టు వరకు వెళ్లిందన్నారు. నాపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయాలంటున్నారని, దమ్ముంటే నేను పుట్టపర్తి లోనే ఉన్నా.. రా.. నేను పరదాలు కట్టుకొని తిరగడం లేదన్నారు. తెలుగుదేశం-జనసేన ల మధ్య చిచ్చు పెట్టేందుకు వైకాపా పేటీఎం బ్యాచ్ కుట్రలు చేస్తోందని, అప్రమత్తంగా ఉండి కలిసికట్టుగా పోరాడాలన్నారు.

## సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్న నారా లోకేష్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో సత్యసాయి మహా సమాధిని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం నారా లోకేష్ ప్రశాంతి నిలయంలోని సత్యసాయి మహాసమాధిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. మహా సమాధి దర్శనానికి విచ్చేసిన నారా లోకేష్ తొలుత గణేష్ గేటు వద్ద గల వినాయకుడికి పూజలు నిర్వహించారు. మహా సమాధి దర్శనం అనంతరం సత్య సాయి ట్రస్ట్ సభ్యులు రత్నాకర్ తో నారా లోకేష్ కాసేపు చర్చించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ వెంట పుట్టపర్తి సమన్వయకర్త పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి ఉన్నారు.

**నారా లోకేష్ కు గజమాలతో సన్మానం:** సత్య సాయి మహా సమాధి దర్శనార్థం పుట్టపర్తికి విచ్చేసిన



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు తెలుగుదేశం పార్టీ నాయకులు గజమాలతో సత్కరించారు. ప్రశాంతి నిలయంలో శుక్రవారం ఉదయం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, ఈశ్వరయ్య లు నారా లోకేష్ ను గజమాలతో సత్కరించి, సత్య సాయి బాబా చిత్రపటాన్ని అందజేశారు.



## రాష్ట్రంలో అరాచక శక్తులతో పోరాడుతున్నాం

**మొదటి పేజీ తరువాయి**

ఉమామహేశ్వర్ నాయుడు గత ఐదేళ్లుగా పార్టీ కోసం ఎంతో సేవ చేశారని.. వీరందరూ కష్టపడ్డారు కాబట్టే పార్టీ నియోజక వర్గంలో ఇంత బలంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఇకనుంచి పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవని అందరం ఒకటే గ్రూపు అది తెలుగుదేశం మాత్రమేనని అన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ జనసేనతో బిజెపి కూడా కలుస్తుందని ఒక మన శక్తి మరింత బలం అవుతుందని అన్నా రు. ప్రస్తుతం జరుగుతున్న అరాచక పాలన పోవాలంటేఈ కూటమి అవసరమని ఎంతో అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత కచ్చితంగా నాలుగు నెలల్లో ప్రతి కార్యకర్త వద్దకు వెళ్లి వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తాను డబ్బు సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదని.. అత్యంత వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధి చేయడానికి ఇక్కడికి వచ్చానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన సీనియర్ నాయకులు కార్యకర్తలు వందల సంఖ్యలో పాల్గొన్నారు.



## నీచ రాజకీయాలకు నిదర్శనం తోపుదుర్తి కుటుంబం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

రక్తపుమరకలు ఎవరికి అంటుకున్నాయో జిల్లా ప్రజలకు బాగా తెలుసని అన్నారు. రాప్తాడు మండలం జి.కొత్తపల్లి గ్రామంలో ఆమె బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి వెళుతూ బాబు సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ముందుకు సాగారు. అలాగే ఆ పథకాల వలన కలిగే లబ్ధి గురించి కూడా వివరించారు. మరోవైపు బీసీ డిక్లరేషన్ అంశాలను కూడా వివరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడులో అభివృద్ధి చేయడం మానేసి నిత్యం దందాలు భూకబ్జాలలో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తో పాటు ఆయన సోదరులు ఉన్నారని విమర్శించారు. తాము ఏదైనా మాట్లాడితే కుటుంబ చరిత్రల గురించి వక్రీకరిస్తూ మాట్లాడటం అలవాటైందని సునీత ఫైర్ అయ్యారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాప్తాడు నియోజకవర్గంలో నీరు పారిందన్న విషయం మర్చిపోవద్దన్నారు. పైగా అది మీ గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. రక్త చరిత్రలు గురించి మాట్లాడే ముందు మీపై ఉన్న కేసుల గురించి తెలుసుకోవాలన్నారు. ఈ ఐదేళ్లు ఇలాంటి మాటలే మాట్లాడి పొద్దు గడిపారని అందుకే వచ్చే ఎన్నికల్లో మీకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మరోసారి వైసిపి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు ఈ విషయం బాగా తెలుసని



అన్నారు..

### జి.కొత్తపల్లి గ్రామంలో భారీగా వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు

పరిటాల సునీత గ్రామంలో పర్యటన సందర్భంగా పలువురు వైసీపీ ముఖ్య నాయకులు టిడిపిలో చేరారు. మాజీ సర్పంచ్ పెద్ద పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బాలకృష్ణా రెడ్డి, కేశవాచారి, బాబయ్య, భాస్కర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, శివా రెడ్డి, చిన్న బాలిరెడ్డి, రవి, నెట్టికంటి, ఆదినారాయణ, వేణుగోపాల్, షామీర్, అశ్వర్థప్ప, నాగేంద్ర, నల్లప్ప, భాస్కర్ రెడ్డి, పోతలయ్య, నారాయణస్వామితో పాటు సుమారు 25 కుటుంబాల వారు, గ్రామ, మండల నాయకుల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు వీరందరికీ సునీత కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

గ్రామంలో ఇంకా ఎవరైనా తెలుగుదేశం పార్టీలోకి రావాలంటే ధైర్యంగా రావచ్చు అని ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని ఆమె ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే సోదరుల వలన ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని ఇలాంటివారు పార్టీ మారే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. అయితే కొందరు బెదిరింపులు వల్ల ఆగిపోతున్నారని అన్నారు. పార్టీలోకి వచ్చిన వారందరికీ సముచిత స్థానం ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు.

## నేడు కోన రామలింగేశ్వర రథోత్సవం

### ఆలయం వద్ద పరిశీలిస్తున్న సిఐ

**యాడికి, మేజర్ న్యూస్ :** గత నెల రోజులుగా మాఘవాసం సందర్భంగా కోన



క్షేత్రం శివాలయంలో ప్రతిరోజు అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నేడు శనివారం శివపార్వతుల కళ్యాణం అనంతరం సాయంత్రం మూడు గంటల నుంచి ఉత్సవ మూర్తులను రథం పై ఉంచి ఊరేగింపు నిర్వహిస్తారు. శుక్రవారం ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేకంగా వేద పండితులు పూజలు నిర్వహించారు. నంద్యాల జిల్లా వంక మిట్టపల్లి గ్రామంలో ఉత్సవ మూర్తి విగ్రహాలను ఒక పల్లకిలో ఉంచి కాలినడకన కోణక్షేత్రానికి తీసుకొని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందుకు భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. నేడు రథోత్సవం సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ నాగార్జున రెడ్డి, పోలీస్ సిబ్బందితో కోన క్షేత్రం పరిశీలించారు. ఎన్ని గంటలకు కళ్యాణం రథోత్సవం జరుగుతుంది అని వాటి వివరాలను సేకరించారు. శనివారం పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు.

## బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న బాలుడికి రూ.12లక్షల చెక్కును అందించిన ఎమ్మెల్యే వైవిఆర్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పాతగుంతకల్లులో నివసించు కె. భీమ లింగ ఆచారి కుమారుడు విశ్వాంత్ ఆచారి అనే బాలుడు



బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతూ ఆరోగ్య శ్రీ కింద రూ. 10లక్షల వరకు చికిత్స జరిగింది. తదుపరి చికిత్స కోసం రూ. 25లక్షలు అవసరం కాగా ఈ విషయాన్ని ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకునిపోగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 25లక్షలు మంజూరు చేయించారు. మొదటి విడత కింద రూ. 12లక్షల రూపాయల చెక్ ను శుక్రవారం అదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 21వ వార్డు ఇన్చార్జ్, గుంతకల్లు మండల విశ్వబ్రాహ్మణ సంగం అధ్యక్షుడు కె. సంపత్ కుమార్ ఆచారి, 7వ వార్డ్ ఇంఛార్జి దర్గా నాయుడు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు మహా శివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు

**- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్..**

**- సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి**

**- దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు..**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో శివరాత్రి పర్వదినాన్ని జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. జాగరణ, శివ పార్వతుల కళ్యాణం, తదితర వేడుకల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా శైవ దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు చేపట్టారు. మహా శివరాత్రి ఉత్సవాలు జరిగే దేవాలయాలు, ప్రదేశాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా బందోబస్తుతో పాటు ఆయా పరిసరాలలో దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా వేశారు. గస్తీ పెంచారు. మొబైల్ సెక్యూరిటీ హ్యాండ్ హెల్డ్ డివైస్ (పాపిల్లాన్ మొబైల్ డివైస్) ద్వారా అనుమానితులను చెక్ చేయనున్నారు.

## కార్యకర్తను పరామర్శించిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఇందుకూ రుపల్లి గ్రామా నికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రామిరెడ్డి ప్రమాదవ శాత్తు కాలికి తీవ్ర గాయం కావడంతో కదిరి పట్టణంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందు తు న్నాడు. శుక్రవారం విషయం తెలుసుకున్న ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. రామిరెడ్డి త్వరగా కోలు కోవాలని ఆకాంక్షిస్తూ వైద్య చికిత్సల కోసం ఆర్థిక సాయం అందిం చారు.



వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని చెబుతూ మీ కుటుంబానికి అండగా ఉం టానని భరోసా కల్పించారు. మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని డాక్టర్లకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## బత్తలపల్లిలో బిఎస్ఎఫ్ బెటాలియన్ కవాత్

బత్తలపల్లి మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024 రానున్న ఎన్నికల నిర్వహణ లో భాగంగా శుక్రవారం బిఎస్ఎఫ్ కవాత్ నిర్వహిం చారు. బిఎస్ అధికారి జోసఫ్ సిహెచ్ గైడ్ ఏసి ఆధ్వర్యంలో 131 బెటాలి యన్ కు చెందిన 50 మంది బిఎస్ఎఫ్ జవాన్ల



తో బత్తలపల్లి లోని నాలుగు రోడ్లు తిరిగి కవత్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బత్తలపల్లి ఎస్సై పీ .శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు

## భక్తులతో పోటెత్తిన శైవాలయాలు

మడకశిర మేజర్ న్యూస్ : లయ కారుకుడి ప్రీతి ప్రదమైన రోజు మహాశివరాత్రి ను పురస్కరించుకొని శుక్రవారం పట్టణ మండల పరిధిలోని శైవాలయాలన్నీ భక్తులతో పోటెత్తాయి. శివరాత్రి సందర్భంగా మడకశిర మకుటంగా నిలిచి న కొండపై వెలిసిన శివాలయంలోనూ,భోగి రామేశ్వర ,చంద్రమౌళీశ్వర ,అయ్యప్ప స్వామి సన్నిధి వద్ద వెలిసిన దేవాలయం వద్ద,శిరిడి సాయి ఆలయం లో ఉంటున్న శివాలయం లోనూ అదేవిధంగా నీలకంఠా పురంలో కొలువుదీరిన నీలకంఠేశ్వరునికి ఆలయాల్లో మూల విరాట్లకు గుమగు మలాడే పూల మాలలతో అలంకరించి,భక్త వల్లబుడికి అత్యంతఇష్టకర మైన బిల్వపత్రంతో ఆలయ అర్చకులు అభిషేకాలు చేస్తూ ప్రత్యేకహెూమాలుచేశారు. శివరాత్రిని పురస్కరించుకొని ఆలయాలన్నీ కళ్ళు మిర మిట్లు గొలిపే విద్యుత్ దీపా లంకరణలతో దేదీప్య మానంగా తీర్చిదిద్దారు. తమ ఇష్టా ఆరాధ్య దైవాన్ని దర్శనం కోసం శివరాత్రి సందర్భంగా భక్తులు వేకువజామునే నియమ నిష్టలతో తలంటు కొని మొక్కుబ డులు ఈడేర్చా లంటూ కోరుకుంటూ శివనా మస్మరణలతో ఆలయాల్లో దైవ దర్శనం చేసుకున్నా రు. అనంతరం ఆలయా ల్లో దైవచింతన నామస్మరణతో రాత్రంతా భక్తులు ఉపవాస దీక్షతో జాగరణలతో నందీశ్వరుని కొలుస్తూ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. మహాశివరాత్రి ఎప్పుడు తీసుకొని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు సునిల్ కుమార్ ఆధ్యాత్మిక కేంద్రంగా పరిడవిల్లుతు వస్తున్న హేమావతి శిద్దేశ్వర స్వామి సతిసమే తంగా ,నీలకంఠాపురంలో సిడబ్ల్యుసి సభ్యులు డాక్టర్ సునీత రఘువీర్ దంపతులు నీలకంఠేశ్వరుని దర్శనం చేసుకున్నారు.



# వైసీపీ ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలి

**- ఎన్నికలలో సాంకేతికను అలవర్చుకోవాలి..**

**- కరువు జిల్లాను ఆదుకొన్నది చంద్రబాబే..**

**- కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్**

**కదిరి, మేజర్న్యూస్ :** రాష్ట్రాన్ని జలగలా పట్టి పీడిస్తున్న సైకో ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఎలుపు నిచ్చారు. శుక్రవారం పట్టణ సమీపంలోని మదనపల్లి రోడ్ బైపాస్ రోడ్డు సమీపంలో నిర్వహించిన ఎన్నికల శంఖారావంలో ఆయన మాట్లాడుతూ 4 సంవ త్సరాల 8 నెలల కాలైమంది. ప్రతిపక్షంలో ఉన్నాం..పార్టీ కోసం టిడిపి కార్యకర్తలు కష్టపడిన తీరు పార్టీ గెలుస్తుందని స్తాయికి తీసుకొ చ్చారన్నారు. రాక్షస పాలనకు చమర గీతం పాడాల్సిన సమయం అసన్నమైందన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు మానస పుత్రిక హంద్రీనీవాను పూర్తి చేసి హంద్రీనీవా జలాలు తీసుకొచ్చిన ఘతన చంద్రబాబు నాయుడే దక్కుతుందన్నారు. కియాను అనంతపు రం జిల్లాకు తీసుకొచ్చి 50వేలు ఉద్యోగాలు కల్పించినఘతన చంద్రబాబుది అన్నారు. ఈ ప్రాంతానికి ఇన్ని రకాలుగా దోహదపడిన చంద్రబాబుకు రుణపడి ఉండాలన్నారు. పార్టీకి పూర్వవైభవం తీసుకురాకుంటే చరిత్ర హీనులుగా మారుతామన్నారు. జిల్లాకు మంచి




చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని తెలిపారు. నియోజక వర్గంలో మహిళలను రోడ్డుపై పోలీస్ అధికారి లాఠీ చార్జ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది మంది కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. గతంలో ఎన్నికలు నిర్వహించు కోవడంలో విఫలమయ్యామని, శాస్త్రీయ పద్ధతులను అలవర్చుకోవాల న్నారు. ఎన్నికలలో సాంకేతిక భాగమన్నారు. నాయకుడు శాశ్వితం కాదని పార్టీ శాశ్వితమన్నారు. పోరాటం ఆఖరి దశకు చేరుకొన్నామని, ఎన్నికలలో ఏమర పాటు వద్దని సూచించారు. నేటి నుంచి ఎన్నికలు పూర్తిఅయ్యే వరకు జాగ్రత్తగా ఉండాలని కచ్చితంగాతెదేపా అధికారం లోకి వస్తుందని పేర్కొన్నారు.

# రాయలసీమలో చంద్రబాబు, లోకేష్ పర్యటించే అర్హత లేదు

**- వైసీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కర్నూలు న్యాయరాజధానిగా ఒప్పుకోని టిడిపి అధినేత నారా చంద్రబాబు, నారా లోకేష్కు రాయలసీమలో పర్యటించే అర్హత లేదని వైసీపీ ఐటి వింగ్ జిల్లా అధ్యక్షులు వై. రాజశేఖర్రెడ్డి విమర్శించారు. శుక్రవారం నగరం లోని వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి ఐదేళ్ల పాలనలో రాయలసీమలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు పూర్తి చేయలేదన్నారు. శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం న్యాయ రాజధాని కర్నూలు పెడితే ఇష్టలేని నారా చంద్రబాబు, నారా లోకేష్లు ఏ మోహం పెట్టుకుని పర్యటిస్తారని ప్రశ్నించారు. కుప్పం, హిందూపురంలో మిమ్మల్ని గెలిపిస్తే కనీసం కుప్పం కి హంద్రీనీవా జలాలను ముఖ్యమంత్రి తెస్తుంటే అడ్డుపడ్డారు చివరకు జగన్మోహన్ రెడ్డి కృతనిశ్చయంతో శ్రీశైలం నుండి కుప్పం వరకు నీళ్లు ఇచ్చారన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 90వేల పైచిలుకు వరద జలాలను కరువు జిల్లాలు చిత్తూరు, అనంతపురం,




కర్నూల్ జిల్లాల చెరువులకు నీళ్ల వచ్చే సంవత్సరం నుండి వస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అనంతపురం జిల్లాకు ఇచ్చిన ఎయిమ్స్ ఆసుపత్రి ని మంగళగిరి కి తరలించి జిల్లాకు అన్యాయం చేశారన్నారు. పవన్ కళ్యాణ్,కాంగ్రెస్ వంటి పార్టీలు అభివృద్ధి వికేంద్రీకరణ చేయకుండా అన్ని అమరావతి లో పెట్టి ఉత్తరాంధ్ర రాయలసీమ వాసులకు అభివృద్ధి ని దూరం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ బీసీ రాష్ట్ర కార్యదర్శి పుల్లయ్య యాదవ్ ,నరేష్ ,హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్స వం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎక్సైజ్ సిఐ. అన్నపూర్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం మనో మనువాద మెజార్టీ వాద రాజకీయాలను ప్రతిఘటిద్దాం , మహిళలపై జరుగుతున్న దాడులను అత్యాచారాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అనంతపురం నగర అధ్యక్షురాలు జానకి ,గౌరవ అధ్యక్షురాలు కమ్మక్క, లక్ష్మీదేవి, పద్మావతి మహిళలు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో జెండా ఆవిష్కరణ చేసి అనంతపురం నగర గౌరవ అధ్యక్షురాలు కమ్మకకి సన్మానంతో సత్కరించారు.



## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా..

**- అమిలినేని సురేంద్రబాబు**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఏపీ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో విశ్రాంత ఉద్యోగులతో సమావేశం జరిగిం ది. ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం తెలుగు దేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు హాజరయ్యారు. తమ సమస్యలను వివరించిన విశ్రాంత ఉద్యోగులు. ఈ



ప్రభుత్వంలో అన్ని విధాలుగా ఇబ్బందులు పడుతున్నామని ఆయనకు వివరించారు. మాకు ఉన్న సమస్యలు పరిష్కరించాలని సురేంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. విశ్రాంత ఉద్యోగుల సేవలు ఎప్పటికీ మరువలేము అని తెలియజేశారు. వారి సమస్యలు పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగులు పింఛన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కళ్యాణదుర్గం అభివృద్ధితో పాటు ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం కూడా ముఖ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు మారెన్న, అధ్యక్షుడు శివ ప్రసాద్, ట్రెజరర్ నాగరాజు, జనరల్ సెక్రెటరీ తిప్పేస్వామి, అసోసియేట్ ప్రెసిడెంట్ అంజన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మృతికి సురేంద్రబాబు నివాళులు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలంలోని వేపులపర్తి గ్రామానికి చెందిన టిడిపి మాజీ సర్పంచ్ పక్కీరప్ప మృతి పై టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పక్కీరప్ప మృతి విషయం తెలుసుకున్న వెంటనే ఆయన వేపులపర్తి గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా పక్కీరప్ప మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తెలుగుదేశం పార్టీతో పాటు తాము కూడా ఎప్పటికీ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పెనుకొండలో ఘనంగా మహిళా దినోత్సవం

**-1000మంది మహిళలకు పసుపు, కుంకుమ, చీరలు పంపిణీ చేసిన తెలుగుదేశం అభ్యర్థి సవితమ్మ**





**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సవితమ్మ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మొదట కేక్ కట్ చేసి వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సవితమ్మ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సంధర్బంగా మహిళా సాధికారత అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదని అదే విధంగా తెలుగుదేశం పార్టీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలో మహిళా దినోత్సవం సందర్బంగా 'కలలకు రెక్కలు పథకం గూర్చి మహిళలకు వివరించారు. టీడీపీ అధికారంలోకి రాగానే మహిళా సాధికారతకు మరిన్ని చర్యలు చేపడతాం. విరివిగా డ్వాక్రా రుణాలు అందించి వారి ఆర్థిక స్వావలంబనకు బాటలు వేస్తాం. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళలపై 2 లక్షలకు పైగా నేరాలు జరిగాయి. ఏపీని అత్యాచారాలకు అడ్డాగా మార్చేశారు. చంద్రబాబు మహిళా పక్షపాతి. మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వాళ్లు నిలబడాలని డ్వాక్రా సంఘాల నియామకానికి శ్రీకారం చుట్టారు. ఈసారి అధికారంలోకి వచ్చాక మహిళల భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో మహానాడు వేదికగా ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించారు. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం వల్ల మహిళలకు ఆర్థిక చేయూత అందించినట్లవుతుంది. ఈ ఐదేళ్లలో జగన్ రెడ్డి ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచాడు. ఇకపై పేద, మధ్యతరగతికి ఆ పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో చంద్రబాబు ఉచిత బస్సు ప్రయాణం పథకం తెచ్చారు. పథకం ద్వారా మహిళలందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తారని కావున వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిపించి మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహురావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందాలంటే సీఎంగా జగనన్నే రావాలి

**- మంత్రి ఉషాశ్రీచరణ్**

**పెనుగొండ, మేజర్ న్యూస్ :** గుడ్ మార్నింగ్ పెనుకొండ అంటూ పీకే ఫుల్ వద్ద అంబేద్కర్ సర్కిల్లో ఛాయ్ త్రాగుతూ ప్రతి గడప గడపకు వెళ్తూ సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే జగనే ముఖ్యమంత్రిగా ఉండాలని మంత్రి ఉషాశ్రీచరణ్ పేర్కొన్నారు. పెనుకొండ పట్టణంలోని 4వ వార్డులో ఆత్మీయ పలకరింపు కార్యక్రమంను చేపట్టి సీఎం జగన్మోహన్ రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు వెళ్లి వివరిస్తు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ప్రజలందరికి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ముందుకు వెళ్తున్నారు. నాలుగో వార్డ్ నందు మహిళలు మంత్రికి మహిళలు బ్రహ్మరథం పట్టారు. ప్రతి కాలనీలోను పథకాల గురించి స్వయానా హామీ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలు మాకు అందాయని వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా మీకే ఓటేస్తామని ప్రజలు ఆమెతో మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ ఫరూక్,



వైస్ చైర్మన్ సునీల్ కుమార్, జై శంకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పట్టణ కన్వీనర్ నరసింహులు, తయుబ్ సద్దాం, బాబు, గణప్ప, రామంజి తదితర వైసిపి నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కియాలో ఘనంగా

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కియా ఇండియా సాంప్రదాయానికి భిన్నంగా ఉన్నతంగా వేడుకలను నిర్వహించింది. అంకితభావం కలిగిన కియా ఇండయా మహిళా ఉద్యోగులు రెయిన్‌బో క్రెసెంట్ అనాథాశ్రమంలో రోజంతా గడపాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం అక్కడే ఉంటున్న బాలికలతో సంబంధాలను పెంపొందించడం, ఆనందాన్ని పంచడం కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కియా ఇండియా మహిళా ఉద్యోగులు అనాథాశ్రమంలో బాలికలతో సరదా ఇంటరాక్టివ్ గేమ్‌లు, హృదయపూర్వక సంభాషణలు చేశారు. ఎలక్ట్రానిక్స్, దుస్తులు, శానిటరీ ఉత్పత్తులు వంటి ముఖ్యమైన వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రామలను బాలికలతో కలిసి ఎంతో ఆనందంగా నిర్వహించారు. కియా ఇండియా "కేర్ ఫర్ పీపుల్" ప్రధాన విలువను, మెరుగైన ప్రపంచాన్ని రూపొందించడంలో వారి నిబద్ధతను తెలియజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమం నిర్వహించామని కియా ఇండియా పీఆర్ఓ తేజస్వి బండారి వెల్లడించారు. మహిళా దినోత్సవ స్ఫూర్తిని ప్రతిధ్వనించేలా కార్యక్రమం జరిగిందని తెలిపారు.



## శివనామ స్మరణతో మారు మోగిన ఆలయాలు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** అత్యంత పవిత్రమైన మహాశి వరాత్రి సందర్భంగా మండల పరిధిలోని పలు శివాలయాలలో లయ కాంకుడు, పర మశివుని భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శనం చేసు కొని, మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భం గా శివనా మస్మరణతో దేవాల యాలు మారుమో గాయి. శివరాత్రి పర్వదిన మైన శుక్రవారం తెల్లవారు జాము నుండి భక్తులు శివ దర్శనం కోసం బారులు తీరారు. పర మశివునికి అత్యంత ఇష్టమైన అభిషేకాలు నిర్వహించారు. స్థానిక గణేశా హరిహర దేవా లయము, పార్శ్వ లింగేశ్వర దేవాలయ ము, శివ పంచాయ తన దేవాలయము, కన్యకలగొంది లోని శివాలయం, మలక వేముల క్రాస్ లోని శివాలయ ఆవరణలో ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. తెల్ల వారుజాము నుండి అభిషేకాలు, హెూమా లు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ రాత్రి జాగారణ సందర్భంగా సాయం కాలం నుండి తెల్లవారు వరకు ప్రత్యేక కార్యక్ర మాలు చేపట్టారు. భక్తులు ఉపవాస దీక్షలు నిర్వహించారు.

## శివాలయాలకు పోటెత్తిన భక్తజనం



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పురస్కరించుకొని మండలంలోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. శుక్రవారం తెల్లవారు జామున నుంచి బత్తలపల్లి లోని శ్రీ లలితా త్రిపుర సుందరి ఓంకారేశ్వర ఆలయం, డి చెర్లోపల్లిలో ఉన్న సిద్దేశ్వర ఆలయం, సంగమేశ్వరం, ముస్టూరు, పోట్లమర్రి గ్రామాలలో ఉన్న శివాలయాలు, గంటాపురం గురుజాల అప్పస్వామి దేవాలయం, రామాపురంలో ఉన్న వీరనారాయణస్వామి దేవాలయాలు భక్తులతో కిక్కిరిశాయి పండితులు స్వాములను ప్రత్యేకంగా అలంకరించారు. ఆయా గ్రామాలలో స్వామివారి దర్శించుకోవడానికి సాయంకాలం భక్తులు బారులు తీరారు.

## శివాలయం పునర్నిర్మాణానికి రూ.లక్ష విరాళం

**-విరాళాన్ని అందజేసిన ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్**



**తాడిమర్రి మేజర్ న్యూస్:** నిడిగల్లు గ్రామంలో గల పురాతన శివాలయ పునర్నిర్మాణానికి నిడిగల్లు గ్రామ సర్పంచ్ భూషణ్ లక్ష రూపాయలను విరాళంగా అందజేశాడు. శుక్రవారం నిడిగల్లు సర్పంచ్ భూషణ్ తన తండ్రి గోనుగుంట్ల వెంకట రాముడు చేతులు మీదుగా పురాతన శివాలయం పునర్నిర్మా ణానికి లక్ష రూపాయలు నగదును గ్రామస్తులకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అడిగిన వెంటనే స్పందించి గ్రామ లో గల శివాలయ పునర్నిర్మాణానికి తన వంతు సహాయంగా విరాళం అందజేసిన గోనుగుంట్ల భూషణ్ ని అభినందించారు.

## అన్ని రంగాలలో ముందంజలో మహిళలు

**- మానవతా సంస్థ అధ్యక్షులు తల్లం నారాయణమూర్తి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మహిళలు నేడు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, వారి సేవలే నేటి సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, మానవతా సంస్థ అధ్యక్షులు తల్లం నారాయణ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా మానవతా సంస్థ పట్టణంలోని సాయి నగర్ లో గల అర్బన్ హెల్త్ సెంటర్లో మహిళా డాక్టర్లు అయినా డాక్టర్ శ్వేత, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ శ్రావణి, డాక్టర్ సాయి చంద్రిక, హెల్త్ కమ్యూనిటీ ఆర్గనైజర్స్ సునీత, జ్యోతి, పారిశుద్ధ్య కార్మికురాలు ముత్యాలమ్మ, సేవా కార్యకర్త కళావతి లను అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం అధ్యక్షులు నారాయణ మూర్తి, కార్యదర్శి చిన్నప్ప మాట్లాడుతూ ప్రతి మహిళ అమ్మగా కుటుంబంలో అందరికీ తన సేవలు అందిస్తుందని, తల్లిగా, చెల్లిగా, అక్కగా, కుటుంబ గౌరవాన్ని కాపాడటంలో కీలకపాత్ర వహిస్తుందని తెలిపారు. ఉపాధ్యక్షులు జింక చిన్నప్ప సహాయ కార్యదర్శి మంజునాథ్, డైరెక్టర్లు జగ్గా వేణుగోపాల్, రామకృష్ణ, సాయి ప్రసాద్, నరసింహారెడ్డి, నాగభూషణం, వెంకటేశ్వర్లు, అన్న లక్ష్మీనారాయణ, భాస్కర్ (శివ) పాల్గొన్నారు.

## మహిళలు సమానత వైపు ఉండాలి

**- స్పందన హాస్పిటల్ డాక్టర్ సోనియా**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సమిష్టిగా, సమానత్వం వైపు మహిళలు ఉంటే మరింత పురోగతిని సాధించవచ్చునని స్పందన హాస్పిటల్ డాక్టర్ సోనియా తెలిపారు. ఈ సందర్భంగా వారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజికంగా, రాజకీయాల్లోనూ, ఆర్థిక రంగంలోనూ మహిళలు ఇంకను ముందంజు వేయాలని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మార్చి ఎనిమిదవ తేదీన మహిళలకు ప్రత్యేక రోజుగా గుర్తిస్తున్నారని తెలిపారు. నేడు పురుషులతో పాటు మహిళలు కూడా వివిధ రంగాలలో సమానంగా తమ సత్తా చాటుతున్నారని తెలిపారు. మహిళల పట్ల దాడులు ఆగాలని తెలిపారు. మహిళలు తమ హక్కులను కాపాడుకునే విధంగా ఉండాలని తెలిపారు.

## చాయ్ దునియా సెంటర్ ప్రారంభం



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణం నందు 44వ జాతీయ రహదారి పక్కన కృష్ణ దేవరాయ వై జంక్షన్ నందు శుక్రవారం నూతనంగా చాయ్ దునియా సెంటర్‌ను ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సవితమ్మ చేతుల మీదుగా పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. చాయ్ దునియా సెంటర్ ను నరేష్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి నారాయణస్వామి, శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, మాధవ నాయుడు. విశ్రాంత ఎంఈఓ శ్రీరాములు, కరెంటు సీనా, పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని ఆశీర్వదించారు.

## ఘనంగా మహిళా దినోత్సవం ఐసీడీఎస్ పీడీకి సన్మానం



కదిరి, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం మహిళ దినోత్సవాన్ని కదిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం లో సీడీపీఓ రాధిక ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. మహిళ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీడీ లక్ష్మికుమారి హాజరయ్యారు. అనంతరం మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా నేడు రాణిస్తున్నారని, మహిళలు ప్రతి రంగంలో విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. మహిళలు చైతన్యవంతులైతే ఆ కుటుంబం సైతం బాగుపడుతుందని పేర్కొన్నారు. అనంతరం ఐసీడీఎస్ పీడీ లక్ష్మికుమారిని పూల మాలలు, దుశ్శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉత్తమంగా విధులు నిర్వహించిన సూపర్‌వైజర్లు రామలక్ష్మి, దీప, నిహారిక, మమత, నరసమ్మ లతోపాటు కార్యాలయ సిబ్బంది కళ్యాణి, సర్తాజ్‌ఖాన్, పలువురి అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలను గుర్తించి వారికి పీడీ లక్ష్మికుమారి ప్రశంసాపత్రాలు అందజేశారు.

## గిరిజన జనగర్జన సభను విజయవంతం చేయండి



పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఈనెల 10వ తేదీ జరిగే గిరిజన జనగర్జన సభను విజయవంతం చేయాలని వైకాపా ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షు డు తిరుపాల్ నాయక్ పేర్కొ న్నారు. శుక్రవారం సాయం త్రం పుట్టపర్తి ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ పదవ తేదీ ఉదయం 10 గంటలకు సాయి ఆరామం ప్రక్కన వైకాపా గిరిజన జనగర్జన సభ జరుగుతుందని, ఈ సభకు సత్యసాయి జిల్లాలోని అన్ని తాండాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. జిల్లాలోని వైకాపా అభ్యర్థులను గెలిపించి జగన్మోహన్ రెడ్డికి గిరిజనుల తరఫున బహుమతిగా ఇస్తామని తిరుపాల్ నాయక్ పేర్కొన్నారు.

## కార్యాలయ ప్రారంభోత్సవానికి భారీగా తరలిరండి

అనంతపురం, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పార్టీ తీర్థం పుచ్చుకున్న సంగతి అందరికీ తెలిసినదే. నిరంతరం ప్రజల కోసం పనిచేయాలని ఉద్దేశంతోనే నేడు గుంతకల్లు పట్టణంలో కసాపురం రోడ్ లో అయ్యప్ప స్వామి టెంపుల్ ఎదురుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం జరుగుతుందని, ప్రతి ఒక్క కార్యకర్త రావాలని గుమ్మనూరు నారాయణ పామిడి పట్టణంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. అనంతరం నారాయణ మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గ ప్రజల కోసం ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోతులురయ్య ఆచారి, ఓబులేష్, రవి, సుంకిరెడ్డి, అశోక్ వెంకీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### టీడీపీ, జనసేన కూటమి

## అధికారంలోకి వస్తేనే ప్రజలకు భవిష్యత్ : మాజీ మంత్రి పల్లె



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం, జనసేన ఉమ్మడి కూటమి అధికారంలోకి వస్తే ప్రజల కు ఉజ్వల భవిష్యత్తు ఉంటుం దని పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు పార్థసారథి వారు పిలుపు నిచ్చారు. శుక్రవారం ఓడిసి మండలం లోని సున్నం పల్లి పంచాయతీలోని పెద్దగుట్లపల్లి గ్రామా నికి చెందిన దాదాపు 15 కుటుంబాలు మాజీ మంత్రి పల్లె ఆధ్వర్యంలో సత్య సాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు బి.కె పార్థసారథి సమక్షంలో వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం ,జనసేన కూటమి పార్టీలోకి చేరారు. పార్టీ లోకి చేరిన వారికి టీడీపీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. టీడీపీ జనసేన ఉమ్మ డి కూటమి అధికా రంలోకి వచ్చిన తర్వా త ప్రతి ఒక్కరికీ ఉజ్వ ల భవిష్యత్తు ఉంటుం దని అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర అభివృద్ధితో పాటు మా పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఉద్దే శ్యంతోనే వైసీపీని వీడి టిడిపి, జనసెన ఉమ్మడి కూటమిలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీలోకి చేరిన వారిలో విశ్వనాథరెడ్డి, అనిల్ కుమార్, రమేష్, శివ ప్రసాద్, అభినంద, ప్రవీణ్ కుమార్ ,వై పి.చంద్రశేఖర్ ,నరేష్ రామచంద్ర వి.గం గులప్ప ,వి. భరత్, శివకుమార్ ,రాజు, భరత్ కుమార్ ,శి వకుమార్ ,రాజు చం ద్రశేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర , సున్నం పల్లి సర్పంచ్ నాగేంద్ర, టీడీపీ , జనసేన నాయకులు తెలు గుదేశం పార్టీ అభి మానులు పాల్గొన్నారు.

## తేనీటి విందులో పాల్గొన్న తంబళ్లపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారాలోకేష్ కదిరి పట్టణంలో నిర్వహిం చిన శంఖారావం సభ కు తంబళ్లపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జయ చంద్ర రెడ్డి హాజర య్యారు. తిరుగు ప్రయాణంలో మండల పరిధిలోని రత్నాల పల్లి యందు యనమ ల శివారెడ్డి ఆహ్వానం మేరకు వారి నివాసం తంబళ్లపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రా రెడ్డి విచ్చేశారు. మర్యాదపూర్వకంగా ఆయనకి స్వాగతం పలికారు. అనంతరం తేనేటి విందు స్వీకరిం చారు. అయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు రాబోవు ఎన్నికల్లో ముఖ్యమంత్రి కావడం తథ్యం మని అశా భావం వ్యక్తం చేశారు. మండల బిసి నాయ కులు దేవేంద్ర గౌడ్, యువ నాయకులు గుత్తా ప్రసాద్, సతీశ్, మధన్, నాయకులు పాల్గొన్నారు.

## ప్రశంసాపత్రం అందుకున్న షానవాజ్



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :పుట్టపర్తి నందు జరిగిన శంఖారావం కార్యక్రమంలో భాగంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ రిజిస్ట్రేషన్లు బాగా చేసినందున తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేతుల మీదు గా ఉత్తమ కార్యకర్త పొగాకు షానవాజ్ ప్రశంస పత్రం అందు కోవడం జరిగింది. పొగాకు షానవాజ్ మాట్లాడుతూ తాను ఈ స్థాయికి రావడానికి సహాయ సహకారాలు అందించి ఆశీర్వదిం చిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి ప్రత్యేక అభినం దనలు అని, వారి సలహాలు సూచనలు ఇస్తూ వెన్నుదన్నుగా నిలిచి ప్రోత్సహిస్తూ నేను ఈ స్థాయికి రావ డానికి సహకరించిన తెలుగుదేశం పార్టీ పెద్దలకు, నాయ కులకు, కార్యకర్తలకు, కుటుంబ సభ్యులకు, నా తోటి మిత్రులకు, సోదరులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తునట్లు పేర్కొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులను ఆప్యాయంగా పలకరించిన లోకేష్



నల్లమాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టపర్తి నియో జకవర్గం కొత్తచెరువు లో శంఖారావం కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని నల్లమాడ మండలం మీదుగా కదిరి పట్టణానికి వెళ్తున్నారు. ఆ సమయంలో నల్లమాడ లో ఇంజనీరింగ్ స్టూడెంట్స్ నారా లోకేష్ కాన్వాయ్ ని ఆపడంతో వారిని ఆప్యాయతగా పలక రించారు. అనంతరం ఇంజనీరింగ్ స్టూడెంట్ల తో పాటు అక్కడి వాసులతో యువనేత నారా లోకేష్ సెల్ఫీ దిగారు.

## శివనామ స్మరణతో మార్మోగిన దేవాలయాలు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పండు గను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా శివాలయా లలో శుక్రవారం తెల్లవారు జాము నుండి శివనామ స్మరణతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపవాసం ఉండి భక్తి శ్రద్ధలతో, మహమ్మదా బాద్ క్రాస్, శివాలయం లో ఓడిసి, గౌనుపల్లి, మునీంద్ర స్వామి కొండ, తుమ్మలకుం ట్లపల్లి శివాలయం, తో పాటు ఇతర గ్రామాల్లో కూడా భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి పండు గను జరుపుకున్నారు. మరికొన్ని శివాలయా లలో తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు.



# రాష్ట్ర భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### - కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయండి - సిడబ్ల్యూ సి సభ్యులు రఘువీరా రెడ్డి

**మడకశిర మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నెలకొన్న అనిచిత అనిచ్ఛిత పరిస్థితుల నుండి గట్టెక్కించి సుస్థిర సుభిక్ష పాలన అందించే ఏకైక జాతీయ పార్టీ కాంగ్రెస్సే అని సిడబ్ల్యుసి సభ్యులు డాక్టర్ నీలకంఠాపురం రెడ్డి పిలుపు చ్చారు.శుక్రవారం మండల పరిధిలోని రఘువీర సొంత గ్రామం నీలకంఠాపురం సమీపంలో ఉంటున్న గోవిందపురం పంచాయతీ కేంద్రంలో వెలసిన శ్రీ కావేలమ్మ దేవికి ప్రత్యేక పూజలు చేయించి తల్లి ఆశీర్వాదం పొంది అనంతరం మడకశిర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే.సుధాకర్ గెలుపు కాంక్షిస్తూ లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని ఆయన ఈసందర్భంగా పిలుపునిస్తూ ప్రచారం కు శ్రీకారం చుట్టారు.పాలక ప్రతిపక్ష పార్టీల పాయిలాలకు తలంచకుండా పాత కాపులను కలగొలుపుకుంటూ పార్టీకి ఓపక్క పూర్వ వైభవం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చే విధంగా త్రికరణ శుద్ధితో పని చేసి ఎన్నికల్లో గెలుపు నందించాలని కోరతుగోవిందపురం పంచాయతీ పరిధిలో ప్రతి ఇంటిని సందర్శిస్తూ సుధాకర్ గెలుపుకు నాంది పలికి అసెంబ్లీకి పంపించాలని ఆయన కోరారు.ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశ్వనాథ్ , బచ్చులయ్య పాళ్యం నరశింహమూర్తి,గంగులవాయి పాళ్యం గ్రామ వాసి మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,గ్రామీణ కన్వీనర్ మంజునాథ్ , గంగుల వాయి పాళ్యం సర్పంచి అనిత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## జనసేన ఆధ్వర్యంలో భక్తులకు పండ్లు పంపిణీ...

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఇన్చార్జ్ టి సి వరుణ్ సూచనల మేరకు జనసేన నగర కార్యదర్శులు లాల్ స్వామి వల్లంశెట్టి రమణలు పలు సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా శుక్రవారం తపోవనం సర్కిల్ వద్ద ఉన్న శివాలయం లో ప్రత్యేక పూజలు అభిషేకాల్లో పాల్గొన్న భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లాల్ స్వామి, వల్లంశెట్టి రమణ మాట్లాడుతూ... జనసేన అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టిసి వరుణ్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ, నగర కార్యదర్శిలు అంజి, వీరమహిళలు అనసూయ, దాసరి సరిత మరియు నాయకులు లక్ష్మణ్ రెడ్డి, రాఘవేంద్ర, విజయ్ రాయల్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి-జనసేన కూటమి మహిళలకు సరికొత్త కానుక..

- కలలకు రెక్కలు పేరుతో యువతుల చదువుకు అండగా ఉంటాం..
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు
- వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ ఎక్కడ..

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం, జనసేన పార్టీల కూటమి మహిళల కోసం ఒక కొత్త పథకాన్ని విడుదల చేసినట్లు మాజీ మంత్రి పరిటాల సునీత తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా అనంతపురం క్యాంప్ కార్యాలయం నుంచి ఆమె మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న ప్పటికీ నేటికీ వారిపై వివక్ష కొనసాగడం బాధాక రమని అన్నారు. సమాజంలో ఎదురయ్యే ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఒకప్పుడు వంటింటికి పరిమితమైన తన జీవితం భర్తని కోల్పోయి ఇలా రాజకీయ రంగంలోకి రావాల్సి వచ్చిందని గుర్తు చేసుకున్నారు. ఆ రోజు నుంచి నేటి వరకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని కానీ ఎప్పుడూ వెనకడుగు వేయలేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ మహిళలకు మొదటి నుంచి అధిక ప్రాధాన్యమిస్తోందని అన్నారు. ఇప్పుడు తాజాగా కలలకు రెక్కలు' అనే పేరుతో ఓ సరికొత్త పథకాన్ని మహిళల కోసం తీసుకొచ్చినట్టు వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో ఏ ఆడబిడ్డ కూడా చదువుకు సంబంధించి డబ్బుల కొరతతో ఇంటికి పరిమితం కాకూడదనే ఆలోచనతో నూతన పథకాన్ని తీసుకుని వచ్చారన్నారు. ఇంటర్మీడియట్ విజయవంతంగా పూర్తి చేసిన మహిళలు ఈ పథకం కింద దరఖాస్తు



చేసుకుంటే... బ్యాంక్ లోన్ కు తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభుత్వం బాధ్యత వహిస్తుందన్నారు. మొత్తం రుణానికి సంబంధించిన వడ్డీని కూడా టీడీపీ- జనసేన ఉమ్మడి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. మరోవైపు గత టీడీపీ హయాంలో మహిళా రక్షణకు చంద్రబాబు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారన్నారు. ఫోర్త్ లయన్ యాప్, అభయ, షీ టీం ల ఏర్పాటుతో మహిళలపై నేరాలకు అడ్డుకట్ట వేశారని తెలిపారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళలపై 2 లక్షలకు పైగా నేరాలు జరిగాయని.. ఏపీని అత్యాచారాలకు అడ్డాగా మార్చేశారని విమర్శించారు. అందుకే మనం తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.టీడీపీ అధికారంలోకి రాగానే మహిళా రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చి.. నిందితులకు సత్వరమే శిక్షలు పడేందుకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేస్తామన్నారు. తెదేపా మేనిఫెస్టోలో ప్రకటించినటువంటి సూపర్-6 పథకాలతో మహిళలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. ముఖ్యంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం 18 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు 1500 ఆర్థిక సాయం, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మకు వందనం పేరుతో 15 వేల ఆర్థిక సాయం చేయనున్నట్లు వివరించారు. అందుకే మహిళలంతా మరొకసారి తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని ఆమె పిలుపునిచ్చారు.

## మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పరిటాల సునీతమ్మ రామగిరి మండలకేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించి స్వామి వారిని దర్శించుకొని, అనంతరం నసనకోట సమీపంలోని శ్రీ తిరుమల దేవర వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఐదేళ్ల పాలనలో జగన్ ప్రజలకు నరకం చూపించాడు : మాజీ మంత్రి పల్లె

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** గత ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు నరకం చూపించాడని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కొత్త చెరువులో శుక్రవారం జరిగిన శంఖారావం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రాక్షస పాలనలో ఎస్సీ ఎస్టీ బీసీలతో పాటు పలువురిపై వేలాది అక్రమ కేసులు బనాయించారని, జగన్ లాంటి శాడిస్ట్ ముఖ్యమంత్రిని ప్రపంచంలో ఎక్కడా చూడలేదన్నారు. మీ బిడ్డను అంటూనే జగన్ రెడ్డి 120 సంక్షేమ పథకాలు రద్దు చేశారని, తల్లికి చెల్లికి న్యాయం చేయనివాడు



ప్రజలకు ఏం న్యాయం చేస్తాడని ప్రశ్నించారు. గెలిచిన ఓడిన గత 20 ఏళ్లుగా నియోజకవర్గాన్ని అంటి పెట్టుకొని ప్రజలకు సేవలు అందిస్తున్నానని పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రశాంతంగా ఉన్న పుట్టపర్తిని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాఫియా రాజ్ గా మార్చారన్నారు.

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక పుట్టపర్తిని టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయాలని, పరిశ్రమలు తెచ్చి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన నారా లోకేష్ ను కోరారు.

# జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

- టిడిపి తప్పుడు హామీలను నమ్మవద్దు..
- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్

**కదిరిటౌన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో నిరంతరం సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా.. అభివృద్ధి జరగాలన్న కేవలం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని కదిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం కదిరి మున్సిపల్ పరిధిలోని 17వార్డులో ఇర్ఫాన్ ఆధ్వర్యంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థికి ఘన స్వాగతం పలికారు. ఆపై ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం నిర్వహించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, కదిరి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై శంఖారావంపేరుతో కదిరిలో నిర్వహించిన సమావేశంలో నారాలోకేష్ చేసిన ఆరోపణలను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. టిడిపి పాలనలో కదిరి అభివృద్ధి శూన్యమని విమర్శించారు. అన్ని వర్గాలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎంతో మందికి ఉద్యోగాలు ఇచ్చారు. ఎంత మందికి నిరుద్యోగ భృతి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికలలో మళ్లీ తెదేపాను రాష్ట్ర ప్రజలు ఓడిస్తారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి షాకీర్, సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి, వజ్ర భాస్కర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు జిలాన్, వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, వైసీపీ నాయకులు పరికి సాధిక్, లింగాల లోకేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

- అమిలినేని సురేంద్రబాబు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** మహిళలు ఏ సమస్యనైనా పరిష్కరిస్తారు.. ధైర్యంగా అడుగు ముందుకు వేయాలని అమిలినేని సురేంద్రబాబు పిలుపు నిచ్చారు. ప్రజా వేదికపై అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళల సమక్షంలో కేక్ కట్ చేసిన సురేంద్రబాబు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కళ్యాణదుర్గం ప్రాంతంలో చదువులు మధ్యలోనే ఆపుతున్నారని ఇది నాకు చాలా బాధ కలిగించింది అని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నా కోరిక అని తెలిపారు. దానికి నా వంతుగా కృషి చేస్తాను అని తెలిపారు. రాజకీయ రంగంలో 33% మహిళలకు రిజర్వేషన్ ఉందనీ తెలిపారు. తెలుగుదేశం పార్టీ మహిళలకు మొదటినుంచి ప్రాధాన్యమిస్తోంది. మరోసారి చంద్రబాబును సీఎం చేసుకొని మహిళా సాధికార తవైపు అడుగులు వేద్దాం.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కుందుర్పి, శెట్టూరు, రాయదుర్గం



## రాష్ట్రాన్ని గాడిలో పెట్టడం చంద్రబాబు -పవన్ నాయకత్వంతోనే సాధ్యం..

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** గాడితప్పిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టడం చంద్రబాబు నాయుడు-పవన్ నాయకత్వంతోనే సాధ్యమవుతుందని జనసేన పార్టీ సమన్వ యకర్త పత్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం కొత్త చెరువులో జరిగిన శంఖారా వం సభలో జనసేన పార్టీ ద్వారా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గం ఏమాత్రం అభివృద్ధి చెందలేదని, ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తీరు వల్ల నల్లమాడ, ఒడిసి, ఆమడగూరు మండలాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంను ప్రత్యేక ప్రాజెక్టుగా తీసుకొని అభివృద్ధి చేయాలని ఆయన నారా లోకేష్ ను కోరారు.



## మహిళామణులకు ఎస్పీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని వర్గాల మహిళామణులకు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మ, సోదరి, భార్య,... ఇలా ఎన్నో రూపాల్లో ప్రేమను పంచే మహిళను గౌరవిద్దాం. ఆమెకు ఏ కష్టం రాకుండా కాపాడుకుందాం" అని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. అక్క, చెల్లెమ్మలు అన్ని రంగాల్లో పురోగతి, స్వయం సమృద్ధి సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు.



# రైతులపై అవగాహనలేని ప్రభుత్వం

-మండల సమావేశంలో కరువు మండలముగా ప్రకటించారన్నారు.
.. ఎక్కడ ప్రకటించారో చెప్పాలి ?
-విలేకర్ల సమావేశంలో మండల టిడిపి నాయకులు




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మండల కన్వీనర్ ప్రసాద్, నాయకులు పెద్ద తిప్పయ్య, సర్పంచ్ రామ్మోహన్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రైతులపై అవగాహన లేదని మండల సర్వసభ్య సమావేశంలో బెలుగుప్ప మండలాన్ని కరువు మండలంగా ప్రకటించారని చెప్పారని కానీ ఇన్పుట్ సబ్సిడీలు కానీ ఉపాధి హామీ పని దినాలు కానీ ఏమీ రైతులకు రాలేదన్నారు. ఎన్నడు లేని విధంగా బెలుగుప్ప మండలంలో వర్షాలు రాక రైతులు వేసిన పంట చేతికి రాక కరువుతో అల్లాడుతున్న సమయంలో అనంతపురం జిల్లాలో మూడు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించలేదని ఇలాంటి సమయంలో మేము ధర్నాలు చేసి ఎమ్మార్వో కి వినతి పత్రాలు అందించి నిరసనలు వ్యక్తం చేసామని కానీ వైఎస్ఆర్సిపి నాయకులు కలెక్టర్లకు వినతి పత్రం ఇచ్చి కరువు మండలంగా ప్రకటించుకుంటామని తెలిపి ప్రకటించుకోలేదని, వైయస్సార్సీపి ప్రభుత్వం ఉండి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి ముఖ్యమంత్రితో చెప్పి కరువు మండలంగా ప్రకటిస్తాడని అనుకున్నామని కానీ ప్రకటించుకోలేకపోయాడని అని వైయస్ఆర్సీపీ నాయకులు కరువు మండలం గా ప్రకటించకపోయిన కూడా ఇన్పుట్ సబ్సిడీ ఉపాధి హామీ పనులు అన్ని కరువు మండలలకు ఏవైతే వర్తిస్తాయో అవన్నీ ఈ మండలానికి వస్తాయని కల్లబొల్లి కబుర్లు చెప్పి రైతులను మోసం చేశారని మొన్న అనంతపురం జిల్లాకు 272 కోట్లు ఇన్పుట్ సబ్సిడీ ప్రకటించారని అందులో బెలుగుప్ప మండలంలోని రైతులకు ఒక్క రూపాయి కూడా ఇన్పుట్ సబ్సిడీ రాలేదన్నారు అంతేగాక వాలంటీర్లను ఎమ్మెల్యే కేశవ్ తొలగించారని చెప్పడం విడ్డూరంగా ఉందని మీ ప్రభుత్వంలో వాలంటీర్లను మేము ఎలా తొలగిస్తామని సూటిగా ప్రశ్నించారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తుందన్నారు ఉరవకొండ ఎమ్మెల్యేగా పయ్యావుల కేశవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకుడు విజయ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, దేవప్ప, కిష్టప్ప, రాజేష్, రమేష్, నాగరాజు, సత్యప్ప, చిరంజీవి, ఓబులేష్, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, రామాంజనేయులు, శివకుమార్, రామాంజనేయులు,పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

-అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ రామేశ్వర దేవాలయంలో శుక్రవారం వైభవంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి శ్రీ రామేశ్వర స్వామికి విశిష్ట పూజలు నిర్వహించారు. ఉదయం నుండి పుణ్యాహావాచనాది కార్యక్రమాలు 7 నుండి 9 గంటల వరకు పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, బిల్వార్చన, నైవేద్యం మహా మంగళహారతి. 12:15 నిమిషాలకు పురోహితుడు మదన్ మోహన్ స్వామి వారి చేతులమీదుగా శ్రీ పార్వతి పరమేశ్వర కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. శివుని తరుపున పాటిల్ తరుణ్ రెడ్డి, అమూల్య పూజలు నిర్వహించగా పార్వతి తరపున కుమ్మరి ఏర్రిస్వామి జ్యోతి పాల్గొని శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ముందుగా వారి వారి ఇళ్ల నుంచి శివుని, పార్వతిని పల్లకిలో వేరువేరుగా ఊరేగింపుగా దేవాలయానికి తీసుకువచ్చి దేవాలయంలోని కళ్యాణకట్ట వద్ద వేదమంత్రాలతో పూజలు నిర్వహించి కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు శివపార్వతుల ఉత్సవవిగ్రహాలను పూలతో అలంకరించిన ట్రాక్టర్లో ఉంచి మేళతాళాలతో భజనలతో పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. రాత్రి 10 గంటలకు లింగోద్భవ కాలానంతరం వరకు రుద్రాభిషేకం జరుగును అనంతరం తెల్లవారుజాము వరకు సకల దేవాలయ భజన బృందాలచే శివనామ సంకీర్తనతో భజన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాలను వంశ పారంపర్య అర్చకులు, భక్తులు గ్రామ ప్రజలు పాల్గొని ఘనంగా నిర్వహించారు. కళ్యాణం తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్వామి అమ్మవార్ల కళ్యాణం...చూసిన కనులదే వైభోగం





-అంగరంగ వైభవంగా బుగ్గ సంగమేశ్వరునికి పూజలు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** చూసిన కనులది భాగ్యము అనిపించేంత అంగరంగా వైభవంగా భక్తులు పాల్గొని శ్రీ బుగ్గ సంగమేశ్వర పార్వతి దేవి వాళ్ళ కళ్యాణ మహోత్సవము శుక్రవారం జరిగింది. మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా గుంతకల్లు మండలంలోని బుగ్గ సంఘాల గ్రామంలో ఉన్నటువంటి శ్రీ బుగ్గ సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల నుండి పంచామృతాభిషేకము, కలతస్థాపన నవగ్రహ పూజ జరిగాయి. మధ్యాహ్నం అన్నదానం, రాత్రి తొమ్మిది గంటల నుండి భరతనాట్యము మరియు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. అనంతరం రాత్రి 12 గంటలకు శ్రీ పార్వతి దేవి శ్రీ బుగ్గ సంగమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవము కనుల పండుగగా జరిగింది. చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున దేవాలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. నేడు శ్రీవారికి అభిషేకము మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగము సాయంత్రం నాలుగు గంటలకు శ్రీవారి రథోత్సవం జరుగుతున్నట్లు ఈవో కృష్ణయ్య, ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు తెలిపారు. అంతేకాకుండా పదవ తేదీ ఆదివారం ఉదయం ఆరు గంటల నుండి శ్రీవారి వసంతోత్సవము జరుగుతున్నట్లు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాల నందు శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివరామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు, వైయస్సార్సీపి రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ నాగరాజు పాల్గొని మహిళల ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలు అన్ని రంగాలలోనూ పోటీపడి ఎదగాల్సిన అవసరం ఉన్నదని అలాగే ఈ సమాజంలో మహిళలకు మంచి చదువు ఒక్కటే ఉన్నత స్థానాలకు చేరడానికి మార్గమని చరిత్ర లో నిలిచిన గొప్ప మహిళా మణులు సావిత్రిబాయి పూలే, రాణి రుద్రమదేవి, ఇందిరా గాంధీ, ద్రౌపతి ముర్మ వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్ళాలని పోటీ ప్రపంచంలో నిలబడాలని కోరారు. పదవ తరగతి విద్యార్థినిల కోసం గురుకుల పాఠశాల నుంచి పరీక్షా కేంద్రాలకు వెళ్లడానికి ఆటో చార్జీల కోసం 2వేల రూపాయలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు గుణవతి, యంగ్ ఇండియా వెంకటేశులు రవి హనుమంత నాయక్ నారాయణ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం పట్టణం నందు నేసే పేట రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు శుక్రవారం మహాశివరాత్రి పురస్కరించుకొని ఉదయం 5 గంటలకు పంచామృతం రుద్రాభిషేకము, మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగము మరియు మధ్యాహ్నం మూడు గంటలకు పంచామృతాభిషేకము స్వామివారిని అలంకరణ, భక్తాదులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తదనంతరం రాత్రి పది గంటల నుండి తెల్లవారుజామున వరకు అఖండ భజన కార్యక్రమము మరియు రాత్రి 11 గంటలకు బిల్వార్చన పంచామృత అభిషేకము జరుగును. మరియు రాత్రిమూడు గంటలకు గణపతి హెూమము మరియు రుద్ర హెూమము జరుగునని ఆలయ కార్యదర్శి చుంచుల మార్కండేయులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు కాసుల యోగేంద్ర కంసుల సుబ్బరాయుడు శివ రామ్మూర్తి రవి వరాల మంజు నాగిశెట్టి నాగరాజు ఉంటది పాల్గొన్నారు.

### కాంగ్రెస్ కూటమి

## అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి

-ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను కలిసిన ఎన్ఎస్‌యుఐ ప్రతినిధి రేగాటి శివకృష్ణ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి పార్లమెంట్, శాసనసభ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎన్ఎస్‌యుఐ విద్యార్థి విభాగం నాయకులు పనిచేయాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల సూచించారు. గురువారం విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ షర్మిలను ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి రేగాటి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా షర్మిల మాట్లాడుతూ ఉరవకొండ నియో జకవర్గం లో కాంగ్రెస్ పార్టీ పురోగతి వివరాలను శివకృష్ణను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో ఉరవకొండ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి ఎవరైనా కష్టపడి పని చేయాలని, ఎన్నికల అనంతరం ఎన్ఎస్‌యుఐ ప్రతినిధులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తామని భరోసా కల్పించారు. త్వరలోనే కూటమి అభ్యర్థుల ఎంపిక పూర్తి చేస్తామని, నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకు పోవాలని తెలిపారు.

## హర హర మహాదేవ శివనామ స్మరణతో భక్తులు

-శివరాత్రి శోభలో శివాలయం
-క్షీరాభిషేకంలో శివయ్య



**తాడిపత్రి మేజర్ న్యూస్:** హర హర మహాదేవ శంభో శంకర ఓం నమశ్శివాయ శివ పంచాక్షరి నామ స్మరణతో మహాశివరాత్రి ని పురస్కరించుకొని శుక్రవారంతాడిపత్రి పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ ప్రాంగణం కమిటీ సభ్యులు పుష్ప అలంకరణతో బహు సుందరంగా తీర్చిదిద్దారు. శివాలయ నికి భక్తులు తెల్లవారు జామున నుంచే అత్యంత భక్తిశ్రద్ధలతో శివ నామస్మరణతో శివయ్య కు ప్రత్యేక పూజలు తో క్షిరంభిషేకం జరిపారు. సాయంకాల సమయంలో ప్రత్యేక పుష్పాలంకరణతో శివయ్య భక్తులకు దర్శనమిచ్చాడు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు పోలీస్ బదోబస్తూ ఏర్పాటు చేశారు.

# మహిళలు ధైర్యసాహసాలను అలవర్చుకోవాలి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మహిళలు ధైర్యసాహసాలను అలవార్చుకున్నప్పుడే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చునని వక్తలు పేర్కొన్నారు. ఏపీటీఎఫ్ అనంతపురము జిల్లాలో శుక్రవారం నగరంలోని కొత్తూరు జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను జిల్లా ఉపాధ్యక్షులు గాయత్రీ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఏడీసీసీ చైర్‌పర్సన్ లిఖిత, డివైఈవో శ్రీదేవి హాజరై మాట్లాడారు. ఆంధ్ర నాట ఉపాధ్యాయ ఉద్యమాన్ని స్థాపించి, అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శించి, అధికారులను ,ప్రభుత్వాన్ని ఎదుర్కొన్న ఏపీటీఎఫ్ నాయకులు పి.మాణిక్యాంబను నేటితరం మహిళలు ముఖ్యంగా ఉపాధ్యాయినులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎం. లిఖిత మాట్లాడుతూ వృత్తిలో, వ్యక్తిగత జీవితంలో సమయాభావం నెలకొన్న ఈనాటి పరిస్థితులకు ఇలాంటి కార్యక్రమాలు మహిళలు సంఘటిత శక్తిగా ఎదిగేందుకు తోడ్పడుతాయన్నారు. డివైఈవో శ్రీదేవి మాట్లాడుతూ ఏపీటీఎఫ్ వ్యవస్థాపక సభ్యులుగా పోరాట యోధులు పి.మాణిక్యాంబ...నేడు రాష్ట్ర అధ్యక్షులుగా చెన్నుపాటి



మంజుల పనిచేయడమే మహిళ సాధికారతకు నిదర్శనమన్నారు. అనంతరం దాదాపు 50 మహిళా ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డి. గాయత్రి,సుభద్ర, రాష్ట్ర కౌన్సిలర్ అంజలీదేవి, కార్యకర్తలు విజయలక్ష్మి, లక్ష్మీ నారాయణమ్మ,నీరజ, రామక్క, శారదా దేవి, శ్రీదేవి,మణిమాల ,యశోద,నందిని,కళావతి, ప్రసన్న లక్ష్మీ,జయలక్ష్మి, శంషాద్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# అగళి ప్రీమియర్ లీగ్ సీజన్- 1 క్రికెట్ టోర్నమెంట్

**అగళి మేజర్ న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శివరాత్రి పండుగ సందర్భంగా అగళి ప్రీమియర్ లీగ్ సీజన్ -1క్రికెట్ టోర్నమెంట్ ను శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్లు గోవిందరాజు, రవి,మూర్తి, హరీష్ లు తెలిపారు. శుక్రవారం జడ్పిటిసి ఉమేష్ చేతుల మీదుగా క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. మొదటి బహుమతిని 30 వేల రూపాయలను రొల్ల జడ్పిటిసి అనంతరాజు, ద్వితీయ బహుమతిని 15 వేలు రూపాయలను అగళి జడ్పిటిసి ఉమేష్, తృతీయ బహుమతి10 వేల రూపాయలను ఆగలి ఎంపీపీ కోడిపల్లి కామరాజు తమ్ముడు గ్రీన్ భారత్ ఫౌండేషన్ మడకశిర తాలూకా అధ్యక్షుడు కామరాజులు బహుమానం ప్రకటించారు. ఈ మూడు రోజులపాటు క్రికెట్ క్రీడాకారులకు అన్నదాన కార్యక్రమాన్ని రామనపల్లి గ్రామానికి చెందిన కాంత రాజు, మంజునాథులు ఏర్పాటు చేశారు. అగలి ప్రీమియర్ లీగ్ సీజన్ -1లో 1)ఇనగలూరు పుట్టరాజుకు చెందిన టీం ఇనగలూరు ఇండియన్స్ 2) ఆలూడి సురేష్ కు చెందిన టీం రా వుడి రాయల్స్ 3) ఉల్లేకెర భూతరాజు కు చెందిన టీం ఉల్లేకె ర భజరంగీ వారియర్స్ 4) ఇరిగేపల్లి గొల్లహట్టి అజిత్ కు చెందిన టీం కృష్ణ క్రికెట్ అసోసియేషన్ 5) అగలి గోవిందరాజుకు చెందిన టీం అగళి క్రికెట్ క్లబ్ 6) కోడిపల్లి రవికి చెందిన టీం గ్రీన్ భారత్ క్లబ్ 7) రామాపురం గిరీష్ కు చెందిన టీం అన్ షోల్డర్స్ 8) నరసాంబుధి తిమ్మరాజు కు చెందిన టీం, ఎన్ ఎస్ బి బలిజ రాయల్స్ మొత్తం అ గలి మండల వ్యాప్తంగా 8 జట్లు



తలపడనున్నాయి. ప్రతి టీము 2 టీం లతో తలపడనున్నట్లు, ఒక మ్యాచ్ ఇరు జట్లు 8 ఓవర్లు ఆడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు కోడిపల్లి గ్రీన్ భారత్ క్లబ్, మరియు రామాపురం అన్ సోల్డర్స్ జట్లు తలపడగా అన్ సోల్డర్స్ గెలిచారు, అగళి క్రికెట్ క్లబ్, మరియు ఇనగలురు ఇండియన్స్ జట్లు తలపడగా అగళి జట్టు గెలిచింది. రా వు డి రాయల్స, మరియు కృష్ణ క్రికెట్ అసోసియేషన్ జట్లు తలపడగా రావు డి జట్లు విన్నర్ గాను, ఉల్లేకె ర బజరంగీ వారియర్స్, మరియు నరసాంభూది ఎన్ఎస్బి బలిజ రాయల్ తలపడగా 70 రన్ ల ఆదిక్యంతో ఉలేకెర బజరంగీ జట్టు విజయం సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఉమేష్ నిలిచారు. అగళి క్రికెట్ క్లబ్ మరియు అన్ సోల్డర్స్ తలపడగా అగళి జట్టు గెలుపొంది ఫస్ట్ సెమి ఫైనల్ ఎంట్రీ లోకి దూసుకెళ్లింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా హరీష్ నిలిచారు. ఆదివారం ఫైనల్ మ్యాచ్ లు జరుగుతాయని ఆర్గనైజర్లు తెలిపారు.

# వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు పంపిణీ

అమడగూరు, మేజర్ న్యూస్:మండల పరిధిలోని గాజులపల్లి సమీపంలో ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం లో ఉన్న వృద్ధుల సంక్షేమం కోసం శుక్రవారం కదిరి పట్టణానికి చెందిన శశి ధూర్, హను, సతీష్, సునీల్, గోల్డ్ శివ, డాక్టర్ దినేష్, అంజన్ రెడ్డి ల మిత్ర బృందం ఆధ్వర్యంలో వృద్ధా శ్రమంలోని వృద్ధులకు నెలకు సరిపడే నిత్య అవసర సరుకులు రూ.12000 విలువ చేసే వాటిని ఆశ్రమానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ఆమడగూరు మండ లంలో శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. అంతేకాక ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి మహిళ స్వచ్ఛందంగా సమాజ సేవ ఒంటరిగా ఎటువంటి సపోర్ట్ లేకుండా సమాజ సేవ చేస్తున్న సందర్భంగా మా వంతు స్వయంగా (12,000) రూపాయల విలువచేసే నిత్యవసర సరుకులు అందజేశా మన్నారు. ఆశ్రమ నిర్వాహకు రాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ తాను చేస్తున్న సేవలు గుర్తిం చి నా తోడుగా నడిచి నందుకు మీ స్నేహితు లకు మహిళా దినోత్స వం సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతూ ఆశ్రమం తరఫున మరొక్కసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వృద్ధులు, తదిత రులు పాల్గొన్నారు.



# పేదలకు న్యాయం జరగాలంటే టిడిపి రావాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో పేదలకు న్యాయం జరగాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావాలని టిడిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం సింగంపల్లి గ్రామంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ధర్మవరపు మురళి , టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు పాల్గొని గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వారు మాట్లాడుతూ టిడిపి హయాంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ పథకాలను తీసుకు రావడం జరిగిందన్నారు. రాప్తాడు నియోజకవర్గం లోని ఎన్నికల్లో మన పరిటాల కుటుంబాన్ని రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్లు మనోరంజని, వెంకట్ నారాయణ, పిల్లల వేణుగోపాల్ , కృష్ణమోహన్ చౌదరి, సూర్యనారాయణ, రాష్ట్ర మాజీ జెడ్పిటిసి కుల్లాయప్ప, ప్రధాన కార్యదర్శి టిఎన్ఎస్ఎఫ్ బండి పరశురాం, రైతు సంఘం అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు అంఖ్యానందు ,ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గుజ్జల వెంకటేశు, రాప్తాడు నియోజకవర్గం ఉపాధ్యక్షుడు రాజా రమేష్, యూనిట్ ఇంచార్జ్ శివయ్య ,గ్రామ కమిటీ అధ్యక్షుడు మురళి ,మాజీ సర్పంచ్ నరసింహులు, శశికాంత్ చౌదరి ,మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



# జనసేన - టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ప్రత్యేక రక్షణ చట్టం

### - జనసేన రాయలసీమ రీజనల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన -టిడిపి కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తామని జనసేన రాయలసీమ రీజినల్



ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం నగరంలోని జనసేన పార్టీ మహిళా కార్యాలయంలో పెండ్యాల శ్రీలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలు ప్రారంభమ య్యాయి. అనంతరం శ్రీలత పలువురు మహిళల నడుమ కేక్ కటింగ్ చేశారు..ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని మహి ళలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, సాంకేతికంగా పురోగాభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి వైపు పయణించే ఆస్కారం ఉందన్నారు. మహిళలపై వైకాపా ప్రభుత్వ హయాంలో దాడులు ఏటికేడు పెరిగిపోతూనే ఉన్నాయన్నారు. మహిళలు రోడ్లమీద భయంతో తిరగాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని తిరిగి జనసేన టీడీపీ కూటమి గెలుపుతోనే మహిళలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు ,జనసేన నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిఈవోకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్టీయూ నాయకులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్టీయూ నాయకులు శుక్రవారం డిఈవో బి.వరలక్ష్మిని శుక్రవారం పుష్పగుచ్ఛాలు అందచేసి మర్యాదపూర్వకంగా కలిశా రు. నేటి మహిళ తానున్న రంగంలో అత్యున్నత స్థాయిలో రాణించాలి, నవ సమాజ స్థాపనలో సమాజ పురోభివృ ద్ధిలో మహిళ స్థానం గొప్పదని ఎస్టీయూ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్..రమణారెడ్డి, ఎస్. రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు, రాష్ట్ర



కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్స్ సూర్యనారాయణ గౌడ్, సురేష్ కుమార్, జిల్లా సీపీఎస్ కన్వీనర్ రవి జిల్లా నాయకులు మురళీకృష్ణ, ఆదినారాయణ, మల్లికార్జున, రామ కృష్ణ, రాజశేఖర్, విరుపాక్షి గౌడ్, చంద్రశేఖర్ స్వామి, రమేష్, గంగాధర్ పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడం ఖాయం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : గత ఎన్నికల ముందు సంపూర్ణ మద్యపాన నిషేదం హామీని ఇచ్చిన వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక గత ఐదేళ్లల్లో మాట తప్పి మడమ తిప్పిన వైసీపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపడం ఖాయమని మహిళా సమాఖ్య రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి గౌని శారద పేర్కొన్నారు. అంతరాష్ట్రీయ మహిళా దినోత్సవా



న్ని శుక్రవారం అనంతపు రము రూరల్ మండలం సదాశివన్ కాలనీలో మహిళా సమాఖ్య ఆధ్వర్యం లో నిర్వహించారు. తొలుత మహిళా సమాఖ్య జెండాను గౌని శారద ఆవిష్కరించి మాట్లా డారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని, ఎక్కడ చూసిన మహిళలపై ఆత్యాచారాలు, వేధింపులు, దాడులు పెరిపోయాయని, వీటిని అరికట్టడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి మహిళలు చీర సారే పెట్టి ఇంటికి సాగనంపుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు నాగమ్మ, నాంచారమ్మ,దేవమ్మ, లక్ష్మీనరసమ్మ , అంజనమ్మ, చిట్టెమ్మ, ధనలక్ష్మి, మాధవి, హారతి, అనిత, మహాలక్ష్మి,సుధామణి,చిట్టి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు మానసికంగా దృఢంగా ఉండాలి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం నగరంలోని నలంద కళాశాలలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) ఆధ్వర్యంలో ప్రతిభా భారతి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా సంస్థ డిప్యూటీ మేయర్ దాసరి వాసంతి సాహిత్య, ఏఐఎస్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అబ్దుల్ ఆలం హాజరై మాట్లాడుతూ మహిళ పట్ల వివక్ష లేని సమాజం నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో ప్రతి మహిళ అన్ని రంగాల్లో ముందు ఉంటూ దేశం అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ప్రతి మహిళ మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఎలాంటి సమస్యలైనా ఎదుర్కోనవచ్చునని తెలిపారు. ఈ ఏఐఎస్ఏ నాయకురాలు సరస్వతి, ఆషియా, జాహ్నవి,నాయకులు వలి,పవన్ పాల్గొన్నారు.










# కొత్తచెరువు, కదిరిలో
# నారా లోకేష్ బహిరంగ సభ దృశ్యాలు




























# సీఎం జగనన్నతోనే గ్రామాభివృద్ధి

## – శింగనమల వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు



**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు అన్నారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఎల్బీ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును వైఎస్సార్సీపీ నాయకులతో కలసి ఆయన ప్రారంభిం చారు. యం.జి.యన్.ఆర్.ఇ. జి. యస్ క్రింద రూ.20.00 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు. వీరాంజనేయులు మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రభుత్వం సమానంగా చూస్తోందని, ఓ వైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోవైపు అభివృద్ధి పనులు జోరుగా చేపట్టడం జరుగుతోందన్నారు. గతంలో టీడీపీ పాలనలో చేయని అభివృద్ధిని నేడు వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేస్తోందన్నారు. వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి బుక్కరాయసముద్రం మండలం కేంద్రంలోని జన చైతన్య కాలనీలో ఉన్న మసీదు కాంపౌండ్ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మండల వైఎస్సార్సీపీ నాయకులు ఆలూరు రమణారెడ్డి చేతుల మీదుగా రూ.2 లక్షల సొంత నిధులను ముస్లిం పెద్దలకు అందజేశారు.గత టిడిపి ప్రభుత్వ పాలనలో మసీదు కాంపౌండ్ గోడ నిర్మాణం చేసుకోండి అని చెప్పి నిర్మించిన తర్వాత వారి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో స్వంత ఖర్చుతో గోడను నిర్మించుకున్నాము అని , గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే వచ్చినపుడు సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లడంతో కాంపౌండ్ గోడ ఖర్చు తామే ఇస్తామని మాట ఇచ్చి నేడు మాట నిలుపుకున్నారని ముస్లిం పెద్దలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ కాలనీల్లో అనేక అభివృద్ధి, మౌలిక సదుపాయాలతో పాటు, అమ్మ ఒడి, వైయస్సార్ ఆసరా, జగనన్న ఇళ్ల పట్టాలు వంటి పలు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఇలాంటి పాలన మళ్ళీ రావడం కోసం రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుంటామని వారు తెలిపారు. అడిగిన వెంటనే స్పందించి సహాయం చేసిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి, ఆలూరు సాంబశివరెడ్డికి ఆలూరు రమణారెడ్డికి ముస్లిం పెద్దలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు,అధికారులు, పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి: డిఎస్పీ

## రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లు, యూనియన్లతో పోలీసుల సమావేశం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి, ట్రాఫిక్ సి.ఐ నారాయణరెడ్డిలు శుక్రవారం స్థానిక ట్రాఫిక్ పోలీసు స్టేషన్లో రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లు, యూనియన్లతో సమావేశం నిర్వహించారు. డీఎస్పీ గారి సూచనలు ఇలా... ఆటో డ్రైవర్స్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలి. డ్రైవింగ్ సమయంలో యూనిఫామ్ తప్పకుండ ధరించాలి. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో ఆటోలు ఇవ్వకండి. ఆటోలకు సంబంధించిన అన్ని రికార్డ్స్ తప్పకుండ జిరాక్స్ కాపీ లను ఉంచుకోవాలి. పరిమితికి మించి ప్రయాణికులను తీసికెళ్లరాదు... డ్రైవర్ సీట్ ప్రక్కన ప్రయాణికులను ఎక్కించుకోరాదు. మద్యం సేవించి ఆటో లను నడుపరాదు. ఆటోలకు నెంబర్లను తప్పని సరిగా తీసుకోవాలి. రోడ్డు భద్రత నియమాలు పాటించాలి... అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

# శివరాత్రి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి





రాయదుర్గం, మేజర్ న్యూస్ : శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాయదుర్గం పట్టణంలోని కుర్ని (నేసే)సమాజము ఆహ్వానం మేరకు దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి. ఈ కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు పొరాళ్ల శివ, గంగోత్రి వాటర్ ఆంజనే యులు, కుర్ని సమాజ సంఘం సభ్యులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంఖారావ సభను విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు

## – ఉమ్మడి పార్టీల అభ్యర్థి సునీల్ కుమార్



**మడకశిర మేజర్ న్యూస్ :** మడకశిర మండల పరిధిలోని చీపులేటి గ్రామం వద్ద ఉమ్మడి పార్టీ శ్రేణుల నడుమ నిర్వహించిన శంఖారావ సభకు హాజరైన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ సభకు విశేష సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయడం అభినందనీయమని అభ్యర్థి సునీల్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.సభను విజయవంతం చేయడానికి నియోజకవర్గంలో పార్టీని విజయకేతనం ఎగరవేయడానికి పార్టీ కుటుంబ సభ్యుడు ప్రతి ఒక్కరు పని చేయాలని హితవు కోరారు.మడకశిర కోటపై విజయకేతనం ఎగరవేయడంలో భాగంగా వర్గ వైశాల్యాలను పక్కనపెట్టి ప్రతి ఒక్కరిని కలగలుపుకొని కృషి చేయాలని అభ్యర్థి సునీల్ కుమార్ ఈ సందర్భంగా ఉమ్మడి టిడిపి జనసేన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈసమావేశంలో రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికార కన్వినర్ పాండురంగప్ప, లెజెండ్ సుధాకర్ , సీనియర్ నాయకుడు హనుమంత రాయప్ప, ఉమ్మడి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొండి

## – బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ ఇన్చార్జి చంద్ర శేఖర్



మడకశిర మేజర్ న్యూస్ : దేశ ప్రజల ఔన్నత్యాన్ని అభ్యున్నతిని కాంక్షిస్తూ నిరుపేద కుటుంబాల సౌకర్యార్థం కేంద్ర బిజెపి ప్రభుత్వం అందిస్తున్న రాయితీతో కూడుకున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలనిఆ పార్టీ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జి చంద్రశేఖర్ కోరారు. శుక్రవారం మడకశిర మండలం పరిధిలోని బుల్లసముద్రం లో వుంటున్న పోస్ట్ ఆపిసుదగ్గర ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం శ్రీ నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హర్ గర్ సోలార్ పథకాన్ని సంబంధించి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ గారు మరియు పోస్టల్ డిపార్ట్మెంట్ హెడ్ మార్కండేయ గారి సూచనతో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ శ్రీ రాధిక, ఈ. డి. డి. పాల్గొన్నగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనునిత్యం సామాన్య పేద మద్దతురగతి ప్రజల కోసం నిత్యం ఏదో ఒక వినూత్నమైన పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూర్చేలా పనిచేస్తు వస్తోందని చెప్పారు. అందులో భాగంగానే ప్రధానమంత్రి సూర్యోదయ యువజన పథకం తొలి విడతగా దేశవ్యాప్త0గా కోటి ఇళ్లకు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే గ్రామాల్లో పోస్టల్ స్టాఫ్ ద్వారా కరెంట్ బిల్లులు, ఫోన్ నెంబర్ ద్వారా రిజిస్టర్ చేయడం జరుగు తందన్నారు.ఈ పథకం ద్వారా ప్రతి ఒక్క ఇంటి సిమెంటు పైకప్పు పైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయడం చేయడం ద్వారా సామాన్య పేద మధ్యతరగతి ప్రజలకు విద్యుత్ చార్జీలు కట్టే బాధ తక్కుతుందని చెప్పారు. ఒకసారి ఇన్స్టాల్ చేస్తే 25 సంవత్సరాలు వరకు పనిచేస్తాయని తద్వారా 40% సబ్సిడీ వస్తుందని, అవసరం కన్నా ఎక్కువ ఉత్పత్తి అయిన కరెంటును ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉత్పత్తి అయిన విద్యుత్తు కొనుగోలు చేస్తుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినివయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామబూత్ ఇంచార్జ రవీంద్ర .ఎస్.ఎన్.హనుమంతు. తదితరులతో పాటు గ్రామీణులు పాల్గొన్నారు.